ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
ఆదివారం 24 మార్చి 2024






ఇంటిలో విగత జీవులుగా ఉన్న తల్లి, కూతురు

వైసీపీ భూదాహానికి పేద కుటుంబం బలి

ముఖ్యమంత్రి సొంత జిల్లా.. ఒంటిమిట్ట కోదండరాముడి ఆలయానికి అల్లంతదూరంలో కడప-చెన్నై ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న మాధవరంలో వైసీపీ నేతల భూదాహానికి ఓ నిరుపేద చేనేత కుటుంబం బలి అయింది. తమకున్న మూడు ఎకరాల భూమిని వైసీపీ నేతలు వారి పేరుతో ఆన్‌లైన్ చేసేసుకున్నారు. దీనికి రెవెన్యూ అధికారులు తోడ్పాటు అందించారు. ఇది అన్యాయమని ఆ భూమిని తిరిగి తమ పేరుతో ఆన్‌లైన్‌లో ఎక్కించాలని, తమకు ఇద్దరు ఆడబిడ్డలని, ఆ భూమిని అప్పగిస్తే వారిని పోషించుకుంటామని ఎంత బతిమలాడినా రెవెన్యూ అధికారులు కనికరించలేదు. దీంతో చేసేది లేక భార్య, భర్త, కుమార్తె ఆత్మహత్య చేసుకున్నారు. భార్య, కూతురు ఇంటిలో చనిపోగా భర్త సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. వారు రాసిన సూసైడ్‌నోట్‌లో తమ మరణానికి రెవెన్యూ అధికారులే కారణమని, తమలాగా ఎవ్వరూ బలికాకుండా ఇలాంటి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొనడం సంచలనంగా మారింది.



ఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ నోట్

- భార్య, భర్త, కుమార్తె ఆత్మహత్య
- 3 ఎకరాల భూమికి ఆన్‌లైన్‌లో పేరు మార్చుకున్న వైసీపీ నాయకుడు
- ఇదేమి అన్యాయమంటే పట్టించుకునేవారు కరువు
- ఏమీ చేయలేక కుటుంబమంతా ఆత్మహత్య
- తమ ఆత్మహత్యలకు రెవెన్యూ అధికారులే కారణం..
- ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలంటూ సూసైడ్‌నోట్



పాల సుబ్బారావు, భార్య పద్మావతి, కూతురు వినయ (ఫైల్‌ఫొటోలు)

ఒంటిమిట్ట, మార్చి 23: కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో భవన్ నారాయణస్వామి గుడి సమీపంలో పాల సుబ్బారావు (47), పాల పద్మావతి (41) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి స్వస్థలం అట్లూరు మండలం ఆకుతోటపల్లి. ఆ గ్రామం సోమశిల మునకప్రాంతం కావడంతో వీరు 20 సంవత్సరాల క్రితం కొత్తమాధవరం వచ్చి స్థిరపడ్డారు. కరోనా సమయంలో సుబ్బారావు తండ్రి చలపతి చనిపోయారు. అప్పటి వరకు వీరు చేనేత పనితో జీవనం సాగించే వారు. తండ్రి మృతి అనంతరం సుబ్బారావు యాక్టింగ్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, భార్య పద్మావతి ఇంటి వద్దనే టైలరింగ్ చేసుకుంటూ, అలాగే మగ్గం నేచి జీవనం సాగించేవారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె లక్ష్మీ ప్రసన్న, రెండవ కుమార్తె వినయ (17). పెద్ద కుమార్తె హైదరాబాదులో బ్యూటీ పార్లర్ కోచింగ్ తీసుకుంటున్నారు. చిన్న కుమార్తె ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.

శనివారం ఉదయం పాలు పోసే అతను వచ్చి చూసేప్పటికి పద్మావతి, వినయ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలిసి ఆ ఊరిలోనే ఉన్న వారి బంధువులంతా అక్కడికి చేరుకున్నారు. కాసేపటికే ఒంటిమిట్ట సమీపంలో రైల్వేట్రాక్‌పై సుబ్బారావు మృతదేహం ఉన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి సీఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ మధుసూదన్‌లు చేరుకుని విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ షరీఫ్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. అనంతరం క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా వేలిముద్రలు సేకరించారు.

సూసైడ్ నోట్..

ఘటనా స్థలంలో ఓ సూసైడ్‌నోట్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అందులో రాసిన మేరకు.. ఒంటిమిట్ట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 2187/2, ఖాతా నెంబరు 1712లో సుబ్బారావు తండ్రి పేరుతో మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని రెవెన్యూ అధికారులు కట్టా శ్రావణి పేరుతో ఆన్‌లైన్ చేసేశారు. దీనిపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం చేయలేదు. సుబ్బారావు తండ్రికి అనారోగ్యం కారణంగా రూ.4లక్షలు, తమ్ముడి పెళ్లి సమయంలో రూ.3లక్షలు ఖర్చయ్యాయి. దీంతో ఆర్థిక సమమస్యలున్నాయి. తమకున్న అప్పులు తీర్చాలన్నా, పిల్లల చదువులు పెళ్లిళ్లకు ఆ భూమిని అమ్మడం తప్ప మరో మార్గం లేదు. ఆ భూమి వేరేవారి పేరుతో ఉందని తెనుకుని మనస్థాపం చెందారు. ఈ జీవితం తమకు అవసరం లేదని, రెవెన్యూ అధికారుల లంచాలకు మరొక కుటుంబం బలి కావద్దని సూసైడ్‌నోట్‌లో రాశారు.

నిందితులను శిక్షించాలి

ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోయారని తెలియగానే స్థానికులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. వారు మాట్లాడుతూ.. మండలంలో భూఆక్రమణలు, నకిలీ పట్టాల తయారు చేయడం పెద్ద ఎత్తున కొనసాగుతోందని, దీని ద్వారా పేద కుటుంబాలు బలవుతున్నాయని అన్నారు. ఈ ముగ్గురి చావుకు బాధ్యులైన వారిని శిక్షించాలని పోలీసులకు విన్నవించారు. దీనిపై డీఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ మృతికి గల కారణాలపై విచారణ చేపడుతున్నామని, ఆత్మహత్య చేసుకున్నారా మరి ఎవరైనా చంపేశారా.. అన్న కోణంలో కూడా విచారణ చేస్తున్నామన్నారు. ముందుగా భార్య, కుమార్తెను చంపి తను ఆత్మహత్య చేసుకున్నాడా.. లేక మరి ఏం జరిగిందనే దానిపై విచారణ ప్రారంభించామన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి అనుమానాస్పద స్థితి కింద కేసు నమోదు చేశామన్నారు.

రైతు భరోసా పడుతున్నా..

కొడుకు, కోడలు, మనవరాలిని బలి తీసుకున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మృతుడు సుబ్బారావు తల్లి వెంకటలక్షుమ్మ కోరారు. తమకు కొద్ది సంవత్సరాలుగా రైతు భరోసా పడుతుందని ఇలాంటి భూమిని వేరే వాళ్ల దౌర్జన్యంగా ఆన్‌లైన్ చేసుకుని తమ కుటుంబానికి లేకుండా చేశారని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలన్నారు. ఆన్‌లైన్‌లో భూమార్పిడిపై విచారణ చేస్తున్నామని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. తాను కొత్తగా బాధ్యతలు తీసుకున్నానని గతంలో రెవెన్యూ రికార్డులు ఏమి ఉన్నాయో, ఎవరి పేరుమీద ఉందనే దానిపై విచారణ చేపడుతున్నామన్నారు.

భూఆక్రమణలపై చర్యలు చేపట్టాలి

ఒంటిమిట్ట మండలంలో భూఆక్రమణలు పెరిగిపోయాయని, పాల సుబ్బారావు భూమిని ఆన్‌లైన్‌లో మార్చిన వ్యక్తులు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కొత్త మాధవరం సర్పంచ్ పన్నెల చంద్ర డిమాండ్ చేశారు. తమ గ్రామంలో ఎప్పుడూ లేనివిధంగా తప్పుడు పత్రాలతో భూఆక్రమణలు పెరిగాయని ఒకరిపేరు మీద ఒకరికి భూములు మారుతున్నాయని, దీనిపై అధికారులు చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మహత్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కోరారు. వైసీపీ ప్రభుత్వంలో భూములు ఆక్రమణలు పెరిగిపోయాయని ఆన్‌లైన్‌లో భూ మార్పిడికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చేతులు మారిన లక్షలు..

పాల సుబ్బారావు తండ్రి చలపతి పేరుతో ఒంటిమిట్ట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 2187/2, ఖాతా నెంబరు 1712లో 3.10 ఎకరాల భూమి ఉంది. ఇటీవల ఆ భూమి పక్కనే కడప నుంచి రేణిగుంట వరకు ఫోర్ లేన్ రోడ్డు పోతోంది. దీంతో అక్కడ భూముల ధరలు అమాంతం పెరిగిపోయాయి. చలపతి పేరుతో ఉన్న 3.10 ఎకరాలు ఇప్పుడు రూ.3 కోట్లకు పైగా పలుకుతోంది. ఈ నేపథ్యంలో ఫోర్‌లేన్ రోడ్డుకు అనుకుని ఉన్న భూములపై రాజంపేట ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడు, మాజీ సర్పంచ్ అయిన వైసీపీ నేత కన్నుపడింది. రెవెన్యూ వారితో కుమ్మక్కై ఇక్కడ బినామీ పేర్లతో వంద ఎకరాలకు పైగా ఆన్‌లైన్ చేసుకున్నారని సమాచారం. ఈ వ్యవహారంలో రెవెన్యూ వారికి లక్షల రూపాయలు ముట్టాయని అంటున్నారు. దీంతో వారు చలపతి పేరుతో ఉన్న స్థలాన్ని కట్టా శ్రావణి పేరుతో ఆన్‌లైన్ చేసేశారు. పేదవాడైన చలపతి కుమారుడు పాల సుబ్బారావు లక్షలు ఇచ్చుకోలేకపోవడంతో రెవెన్యూ అధికారులు అతని అభ్యర్థనలను పట్టించుకోలేదు. దీంతో మనస్తాపానికి గురై ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుందని పలువురు అంటున్నారు. అయితే.. రైల్వేట్రాక్ కొత్త మాధవరం పక్కనే ఉందని.. 3 కి.మీ దూరం వెళ్లి పాల సుబ్బారావు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటాడని కొందరు అంటున్నారు. పొలం కోసమే హత్య చేశారేమో అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా.. పోలీసుల విచారణలో వాస్తవాలు తెలియాల్సి ఉంది.



తమ కుటుంబానికి అన్యాయం జరిగిందని తెలియజేస్తున్న సుబ్బారావు తల్లి సుబ్బలక్షుమ్మ

ఎర్రచందనం స్మగ్లర్లకు ఉపాధి కల్పిస్తాం

- జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి
- పార్కులో బ్రిడ్జి ఏర్పాటు చేస్తామంటే అడ్డుకుంటున్నారు
- ఫారెస్టు అధికారులు



కోడూరు ఎర్రచందనం పార్కులో బ్రిడ్జి నిర్మాణం చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రైల్వేకోడూరు, మార్చి 23: ఎర్రచందనం స్మగ్లర్లు జనజీవన స్రవంతిలో కలసిపోతే ఉపాధి కల్పిస్తామని ఏపీఎఫ్‌డీసీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సీసీఎఫ్ (తిరుపతి చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు) నాగేశ్వరరావు, జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ తెలిపారు. శనివారం రైల్వేకోడూరు ఎర్రచందనం పార్కును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారి శాంతినగర్ నుంచి ఎర్రచందనం పార్కుకు మధ్యలో గుంజన నది ఉందన్నారు. ఈ నదిపై బ్రిడ్జి నిర్మాణం చేస్తామని ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. ఇందుకు సంబంధించిన అనుమతి వచ్చిందన్నారు. పనులు చేస్తామని అనుకుంటే గ్రామస్థులు అడ్డుపడుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరిస్తే బ్రిడ్జి పూర్తవుతుందన్నారు. ప్రధాన దారి నుంచి పర్యాటకులు పార్కును సందర్శించవచ్చని తెలిపారు. పార్కు కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎర్రచందనం చెట్లను కాపాకునేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మగ్లర్లపై నిరంతరాయంగా నిఘా ఉంచి కూంబింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ రూటులో స్మగ్లర్లు వచ్చినా మా చేతిలో దొరికి పోవాల్సిందే అని తెలిపారు. అడవిలోకి అనుమతి లేనిదే రాకూడదని తెలిపారు. ఎర్రచందనం చెట్ల పరిరక్షణకు ముమ్మరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మగ్లర్ల ఆచూకీ పై కూడా ప్రత్యేక బృందాలు నిఘా పెట్టాయని తెలిపారు. రైల్వేకోడూరులో ఉన్న ఎర్రచందనం పార్కు అభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, బ్రిడ్జి నిర్మిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఎర్రచందనం చెట్లు అత్యంత విలువైనవి, అరుదైనవి అని భావితరాలకు తెలిపే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు రేంజర్ రఘునాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీడీసీఎల్ ఈఈ సర్వీసు నుంచి తొలగింపు?

మదనపల్లె టౌన్, మార్చి 23: మదనపల్లె ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్‌ను సర్వీసు నుంచి తొలగిస్తూ ఎనర్జీ బోర్డు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. మదనపల్లె ఎస్పీడీసీఎల్ ఈఈగా యుగంధర్ ఆరు నెలల క్రితం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు 2014లో విజయవాడలో పనిచేస్తున్న యుగంధర్ అప్పట్లో ఏసీబీ అధికారులవలలో పడ్డారు. దీంతో సస్పెండ్ అయిన యుగంధర్‌పై శాఖాపరమైన విచారణ చేశారు. దీంతో పాటు ప్రభుత్వ విచారణలో కూడా ఆయన దోషిగా తేలడంతో తాజాగా ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు యుగంధర్‌ను సర్వీసు నుంచి తొలగించినట్లు తెలిసింది. ఈ విషయమై వివరణ ఇవ్వడానికి తిరుపతి ఎస్పీడీసీఎల్ అధికారులు ఫోన్ తీయడం లేదు.

టీడీపీ వర్క్‌షాపులో జిల్లా నేతలు

రాయచోటి టౌన్, మార్చి 23: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆధ్వర్యంలో విజయవాడలో శనివారం జరిగిన ప్రజాగళం, తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల వర్క్‌షాప్‌లో జిల్లా నుంచి పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, తంబళ్లపల్లె అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు, రైల్వేకోడూరు ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తదితరులు హాజరయ్యారు.



టీడీపీ వర్క్‌షాప్‌లో జిల్లా టీడీపీ నేతలు జగన్‌మోహన్‌రాజు, బాలసుబ్రమణ్యం, రాంప్రసాద్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, ముక్కా రూపానందనరెడ్డి



నారా లోకేశ్‌తో మాట్లాడుతున్న సుగవాసి ప్రసాద్‌బాబు

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- సీడబ్ల్యుఎస్ స్కీంలన్నీ సక్రమంగా పనిచేసేలా చూడండి
- వలంటీర్లు, కార్యదర్శులు ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



సమావేశంలో మట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మార్చి 23: వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నుంచి వేసవిలో జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఉపాధి హామీ పనుల కల్పన, హౌసింగ్ మ్యాన్ డేస్, ఎన్నికల మోడల్ కోడ్ అమలు తదితర అంశాలపై ఆర్డీవోలు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, పంచాయతీ, ఉపాధి హామీ, మున్సిపల్‌శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సీపీడబ్ల్యుఎస్, పీడబ్ల్యుఎస్, ఎంపీడబ్ల్యుఎస్ స్కీములు ఎన్ని, వాటి పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని స్కీంల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది, వాటికి గల నీటి సోర్స్, సోర్స్ లేనిచోట నీటి సరఫరాకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని వెలిగల్లు, ఝరికోన ప్రాజెక్టుల నీటి సామర్థ్యం ఎంత, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, ఆ ప్రాజెక్టు ద్వారా తాగునీటికి వినియోగిస్తున్న నీటి శాతం తదితర అంశాల్లో ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, పంచాయతీ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సుదీర్ఘంగా చర్చించి ఆయా అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీపీడబ్ల్యుఎస్ స్కీంలన్నీ సక్రమంగా పనిచేసేలా చూడాలని, ఇతర మంచి నీటి పథకాలకు మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని తెలిపారు. నీటి ఎద్దడి గల ఆవాసాలను గుర్తించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసం ఆఖరి వరకు జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. ముఖ్యంగా కరువు మండలాల్లో పనుల కల్పనపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన తెలిపారు. ఉదయం 6 గంటలకే ఉపాధి హామీ పనులను ప్రారంభించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ఇంకా ఎక్కడైనా పోస్టర్లు, బ్యానర్లు, గోడరాతలు, లోగోలు ఉంటే తొలగించాలన్నారు. వలంటీర్లు, కార్యదర్శులు రాజకీయ ప్రచారాల్లో పాల్గొనరాదని, ఎవరైనా పాల్గొంటే తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇప్పటి వరకు సీవిజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎక్కడైనా చీరలు, ఇతర వస్తువులు పంపిణీ జరగకుండా తగిన పర్యవేక్షణ చేయాలి. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత ఆర్‌వో లేదా జిల్లా ఎస్సీసీ నోడల్ అధికారిని సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ ఎస్ఈలు ప్రసన్నకుమార్, వెంకట్రామయ్య, ఇరిగేషన్ డీఈ కృష్ణమూర్తి, డీపీవో ధనలక్ష్మి, ఆర్డీవోలు రంగస్వామి, మోహన్‌కుమార్, హరిప్రసాద్, ఎంపీడీవోలు, ఆయా శాఖల ఈఈ, డీఈ, ఏఈలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్



ప్రచారంలో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి

సంబేపల్లె, మార్చి 23: ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వలంటీర్లు పాల్గొంటే చర్యలు తప్పవని ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నా తమకేమీ పట్టనట్లు కొంతమంది ప్రచారంలో పాల్గొంటూనే ఉన్నారు. ఎన్నికల అధికారులు ప్రచారంలో పాల్గొన్న వలంటీర్లపై చర్యలు తీసుకున్నప్పటికీ ఆ నిబంధనలు తమకేమీ పట్టనట్లుగా కొంతమంది ప్రభుత్వాధికారులు, ఒప్పంద ఉద్యోగుల తీరు మారడం లేదు. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొంతమంది ఉద్యోగులను ఎన్నికల నియమావళి ప్రకారం సస్పెండ్ చేశారు. సంబేపల్లె మండలం శెట్టిపల్లెలో ఈనెల 22వ తేదీ శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్మెల్యేతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అడవికమ్మపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్‌రెడ్డి నిబంధనలు ఉల్లంఘించి అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నాడు. ఎన్నికల నియమాలను ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎలాంటి చర్యలకు అధికారులు ఉపక్రమిస్తారో వేచి చూడాల్సిందే.

పరీక్ష రాస్తుండగా విద్యార్థినికి ఫిట్స్



మదనపల్లె టౌన్, మార్చి 23: మదనపల్లె పట్టణంలోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్లో టెన్త్ పరీక్ష రాస్తున్న విద్యార్థినికి మూర్ఛ వచ్చి పడిపోవడంతో ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్థానిక జడ్పీహైస్కూల్లో టెన్త్ క్లాస్ చదివిన మహబూబ్ బాషా కుమార్తె షర్మిల శనివారం సైన్సు పరీక్ష రాసేందుకు వివేకానంద మున్సిపల్ హైస్కూల్‌కు వెళ్లింది. ఈ క్రమంలో గంటసేపు పరీక్ష రాసిన షర్మిల హఠాత్తుగా కింద పడిపోయింది. గమనించిన ఇన్విజిలేటర్ విద్యాశాఖాధికారులకు సమాచారం అందించారు. ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షణలో షర్మిలను మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. ఈ విషయాన్ని షర్మిల తండ్రి మహబూబ్‌బాషాకు సమాచారం అందించగా ఆయన వచ్చి తన కుమార్తెను మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌పై కేసు నమోదు

నిమ్మనపల్లి, మార్చి 23: మదనపల్లి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్‌పై 188 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లోకేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక కొత్త మసీదు ముందు అనుమతి లేకుండా షామియానా వేసి సమావేశం నిర్వహించాడని ఇన్‌చార్జ్ ఎంపీడీవో చలపతిరావు ఫిర్యాదు మేరకు నిస్సార్ అహ్మద్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రచారం చేసే అభ్యర్థులు ముందస్తుగా మదనపల్లి ఆర్‌వో దగ్గర అనుమతులు తీసుకుని ప్రచారం చేయాలని, అలా చేయకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

రూ.4.50 లక్షల నగదు పడేశారు...

- ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులను చూసి భయపడి..

మదనపల్లె టౌన్, మార్చి 23: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మదనపల్లె నియోజకవర్గంలో ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం మదనపల్లె మండలం పుంగనూరు రోడ్డులోని ములకలదిన్నె వద్ద ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి శ్రావణి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పుంగనూరు నుంచి ఓ కారు వేగంగా వచ్చింది. అధికారులు ఆ వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించగా నిలపకుండా వెళ్లిపోవడంతో పాటు, కారులో నుంచి ఓ వ్యక్తి పాలిథిన్ కవర్‌ను బయటకు విసిరేసి వెళ్లిపోయాడు. అధికారులు ఆ కవర్‌ను తెరచి చూడగా అందులో రూ.4.50 లక్షల నగదు బయటపడింది. దీంతో ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హరిప్రసాద్‌కు నగదు అప్పగించగా ఆయన ప్రభుత్వ ఖజానాలో డిపాజిట్ చేయించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

అనంతలో కడప కార్మికులను కబళించిన మృత్యువు


ప్రమాద స్థలంలో ద్విచక్ర వాహనం, మృతదేహాలు

బుక్కరాయసముద్రం, మార్చి 23: అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కడప జిల్లావాసులు మృతిచెందారు. పెద్దముడియం మండలం బలపనగూడురు గ్రామానికి చెందిన బండెన్న (41), యోసబ్ (35) బైక్‌పై వెళుతుండగా ఓ ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని బుక్కరాయసముద్రం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బండెన్న, యోసబ్.. పాత భవనాల కూల్చివేత, భవన నిర్మాణ పనులు చేస్తుంటారు. అనంతపురం నగరంలోని ఓ ఇంటి నిర్మాణ పనులు చేసేందుకు ఇద్దరూ శుక్రవారం వచ్చారు. పని ముగించుకుని, శనివారం ఉదయం ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. మార్గ మధ్యంలో.. రోటరీపురం వద్ద ఆగి టిఫిన్ చేశారు. అనంతరం తాడిపత్రి మీదుగా వెళ్లేందుకు రాంగ్ రూట్‌లో బైకును యూ టర్న్ తీసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో తాడిపత్రి నుంచి అనంతపురం వైపు వస్తున్న ఓ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాల బస్సు బైకును ఢీకొంది. దీంతో బండెన్న, యోసబ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. బండెన్నకు భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. యోసబ్‌కు భార్య కవిత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పెండ్లిమర్రి, మార్చి 23: మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన వెంకటకృష్ణ (60) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటకృష్ణ ఈనెల 7వ తేదీ ఇంట్లో గొడవపడి వెళ్లిపోయాడు. భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శనివారం వెల్లటూరు గ్రామ పొలాల్లో చెట్టుకు ఉరివేసుకొని గుర్తుతెలియని మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించి వెంకటకృష్ణగా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

చైన్ స్నాచర్ అరెస్టు

కడప (క్రైం), మార్చి 23 : కడప నగరంలోని శంకరాపురం నారాయణ జూనియర్ కాలేజీ సమీపంలో జరిగిన బంగారు గొలుసు దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసి సుమారు 25 గ్రాముల బంగారు తాళిబొట్టు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు కడప చిన్నచౌకు పోలీసులు తెలిపారు. పోలీసుల


వివరాలు తెలియజేస్తున్న చిన్నచౌకు పోలీసులు

వివరాల మేరకు.. శనివారం తాడిపత్రి-తిరుపతి బైపాస్ రోడ్డులో నిందితుడు తిరుగుతున్నట్లు గుర్తించి డీఎస్పీ ఎండీ షరీఫ్ ఆదేశాల మేరకు చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, ఎస్ఐ రవికుమార్ తమ సిబ్బందితో దాడి చేసి సద్దాం హుసేన్ అనే నిందితుడిని అరెస్టు చేసి అతడి వద్ద ఉన్న 25 గ్రాముల బంగారు తాళిబొట్టు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు

కడప (క్రైం), మార్చి 23 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు వీడియో కాన్ఫరెన్స్‌లో సిబ్బందికి సూచించారు. శనివారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయం నుంచి కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో పాటు డీఎస్పీలు, సీఐలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నియమనిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వాస్తవాలు మీడియాకు వెల్లడించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై నిఘా పెట్టాలన్నారు. ముందస్తుగా పోలీసు అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించాలని సూచించారు. నేరప్రవృత్తి గల వారిని బైండోవర్ చేయాలన్నారు. పోలింగ్ డే రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘటనపై వెంటనే స్పందించి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలన్నారు. చెక్‌పోస్టుల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. ఏదైనా పట్టుబడితే సంబంధిత ఇన్‌కమ్‌ట్యాక్స్ అధికారులకు లేదా ఇతర అధికారులకు సమాచారం అందించాలన్నారు. సీ విజిల్ యాప్‌లో ఎవరైనా ఫిర్యాదులు చేస్తే పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాలుగు జిల్లాల నుండి కర్నూలు జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, కడప జిల్లా ఎస్పీ సిద్దార్ధ కౌశల్, అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్ణారావులతో పాటు అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.2.94 లక్షలు స్వాధీనం

పులివెందుల టౌన్, మార్చి 23: పులివెందుల డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ.2.94 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. శనివారం మధ్యాహ్నం చక్రాయపేట, లింగాల మండలాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. ఇందులో భాగంగా డివిజన్ పరిధిలోని చక్రాయపేట మండలంలోని అద్దాలమర్రి క్రాస్ వద్ద రూ.1.97 లక్షలు, మండల కేంద్రమైన లింగాలలో రూ.97 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదును పులివెందుల రిటర్నింగ్ అధికారి వెంకటేశులుకు అప్పగించారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మదనపల్లె అర్బన్, మార్చి 23: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హరీశ్(23) అనే యువకుడు తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ సీఐ శేఖర్ తెలిపారు. మదనపల్లె మండలం తట్టివారిపల్లెకు చెందిన మధు కుమారుడు హరీశ్ ఇంట్లో మందలించడంతో ఆరు రోజుల క్రితం ఎలుకల మందు తాగి ఆత్మహత్యాప్రయత్నం చేశారు. సిమ్స్‌కు తరలించగా అక్కడ మృతి చెందాడు.

మనవారైతే చాలు



- మెడికల్ కళాశాల నియామకాల్లో వైసీపీ నేతల చేతివాటం
- డిగ్రీ చదివినా.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ఒకే
- బీటెక్ చదివినా.. నర్సుగా ఒకే
- ఇదీ పులివెందుల మెడికల్ కళాశాల ఉద్యోగ నియామకాల దుస్థితి

కడప, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మెడికల్ కళాశాల నియామకాల్లో వైసీపీ నేతలు చేతివాటం ప్రదర్శించారు. 180 మందికి అర్హతతో సంబంధం లేకుండా అడ్డగోలుగా నియామకాలు జరిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉద్యోగాల మేళా నిర్వహించి అనర్హులకు అందలం ఎక్కించారు. నిజమైన అర్హులకు మొండిచేయి చూపించారు. పులివెందులకు ఎంపీ నిర్వహించే ప్రజాదర్బార్‌లో గాని, ఎంపీ కార్యక్రమాలలో గాని నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు కావాలంటూ అర్జీలు సమర్పిస్తూ వచ్చేవారు. వీరంతా అధికారపార్టీ చోటామోటా నాయకులకు సంబంధించిన వారే కావడం విశేషం. ఇలా అర్జీలు ఇచ్చిన వారిలో పలువురికి అర్హతలతో సంబంధం లేకుండా మెడికల్ కళాశాలలో ఏర్పాటయ్యే అన్ని విభాగాలలో ఆఫీస్ అటెండర్లుగా ఉద్యోగాలు ఇచ్చేశారు. దాదాపు 180 మందికి అటెండర్ ఉద్యోగాలు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఉద్యోగాలలో చేరిన వారిలో పులివెందులే కాకుండా కడప వాసులు కూడా ఉన్నారంటున్నారు. అటెండర్, సబార్డినేట్ అంటే నామోషీగా ఫీల్ అవుతారని జీడీఎస్ (జనరల్ డ్యూటీ స్టాఫ్) అని నామకరణం చేశారు. ఉద్యోగంలో చేరిన తర్వాత జీడీఎస్ అంటే అటెండర్ అనే విషయం తెలుసుకుని పలువురు తలలు పట్టుకుంటున్నారని చెబుతున్నారు.

కొందరు మానేశారు..

డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన వారికి పలు విభాగాల్లో పోస్టులు ఇస్తామని చెప్పడంతో సంతోషంగా విధుల్లో చేరిన వారు.. ప్రస్తుతం ఓపీ చీటీలు, రికార్డులు రాయడం, పేషంట్లను వీల్‌చైర్‌లో తీసుకెళ్లడం, కట్టు కట్టడం, సూదులు వేయడం, రక్తసేకరణ, సంతకాలు పెట్టించడం తదితర పనులు అధికారులు అప్పగించారు. మేము చదివిన చదువులు ఏమిటి ఈ పని ఏమిటని కొందరు ఉద్యోగాలకు రాకుండా మానేసినట్లు చెబుతున్నారు. మరికొందరు వెళ్లిపోయేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

అర్హత లేకున్నా ఉద్యోగం

సాధారణంగా ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు ఆ కోర్సు పూర్తిచేసి ఉండాలి. అయితే మెడికల్ కళాశాల నియామకాల్లో అవేమీ లేకుండానే ల్యాబ్ టెక్నీషియన్ అటెండెంట్‌గా పోస్టు ఇచ్చేశారు. రక్తపరీక్షల్లో ఏబీసీడీలు రాని వారికి కూడా ల్యాబ్ అటెండెంట్ పోస్టు ఇచ్చారు. మెడికల్ కళాశాల ప్రారంభమయ్యేందుకు ఇంకా టైం ఉంది కాబట్టి ప్రస్తుతం వీరంతా పులివెందుల ఏరియా ఆసుపత్రిలో పలు విభాగాల్లో అసిస్టెంట్లుగా ఉంటున్నట్లు చెబుతున్నారు. ఈ పోస్టులో చేరిన వారిలో డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన వారు కూడా ఉన్నట్లు చెబుతారు.

ఎన్నికల కోసమేనా.?

ఉద్యోగాల హడావుడి చూస్తుంటే ఇదంతా ఎన్నికల స్టంట్ అన్నట్లుగా కనిపిస్తోందని పలువురు చెబుతున్నారు. మెడికల్ కళాశాల, జీజీహెచ్ ప్రారంభం కాకముందే ఇంటర్వ్యూలు నిర్వహించడం, కాల్ లెటర్లు ఇవ్వడం, ఐడీ కార్డులు ఇవ్వడం చకచకా చేసేశారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఓట్లు దండుకోవడానికి ఇష్టానుసారం ఉద్యోగాలు ఇచ్చిపడేసినట్లు చెబుతున్నారు. వైసీపీ కార్యాలయం నుంచి ముందు లిస్టు తయారు చేసి పంపించి గుట్టుగా ఉద్యోగాలు ఇచ్చి అనంతరం నోటిఫికేషన్ విడుదల చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే నోటిఫికేషన్ కూడా బయటకు రానట్లు సమాచారం.

వారంతా వీఐపీలు

రెకమెండేషన్ కావడంతో ఉద్యోగాలు పొందిన వారు ఏరియా ఆసుపత్రిలో పలు విభాగాలకు పంపించి పనులు చేయాలని అధికారులు సూచిస్తున్నారని అంటున్నారు. వీరిలో కొందరు అధికారుల మాట వినడం లేదని వాపోతున్నారు. వారంతా వీఐపీలు, వారికి పనిచెబితే వైసీపీ నాయకులు వస్తారంటూ పనులు చెప్పడం మానేసినట్లు కొందరు చెబుతున్నారు.

నిరుద్యోగులలో నిరాశ

అర్హత ఉన్న వారికి కాకుండా తమ అనుచరులు ఎవరు చెబితే వారికి ఉద్యోగం కల్పించడంపై పలువురు నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఫలానా చోట ఉన్నాయని తెలుసుకుని నిరుద్యోగులు వెళ్లి అర్జీలు ఇస్తుంటారని చెబుతారు. అయితే వారికి కాకుండా తమకు అనుకూలంగా, దగ్గరగా ఉన్న వారికి ఆ ఉద్యోగాలు ఇచ్చినట్లు పలువురు నిరుద్యోగులు చెబుతున్నారు. ఇలా ఒకటి రెండుసార్లు వెళ్లి ఇక లాభం లేదని స్వయం ఉపాధిలో కొందరు, పలువురు ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లు సమాచారం. కేవలం వారి అనుచరులకు మాత్రమే అనర్హులైనా అందలం ఎక్కించడంతో నిరుద్యోగులు మండిపడుతున్నారు. ఈ ఉద్యోగాల మేళా గుట్టుచప్పుడు కాకుండా సాగడంతో నిరుద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా వైవీయూ వ్యవస్థాపక దినోత్సవం

కడప (ఎడ్యుకేషన్), మార్చి 23: వైవీయూ 18వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూఢిల్లీ ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ డైరెక్టరు డాక్టర్ వై.సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాల నుంచి కేవలం సర్టిఫికెట్ తీసుకుని సమాజంలోకి వెళితే ఎలాంటి ప్రయోజనం లభించదన్నారు. వాటితో పాటు సబ్జెక్టులపై లోతైన అవగాహన, నైపుణ్యత తీసుకెళ్లినప్పుడు అవకాశాలు మీ ముంగిట వాలుతాయన్నారు. ఏ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చామన్నది ముఖ్యం కాదని, మనకున్న వనరులను ఎలా సద్వినియోగం చేసుకున్నామన్నది ముఖ్యమన్నారు. చిత్తూరు జిల్లా మారుమూల గ్రామంలో పుట్టి ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో తెలుగు మాధ్యమంలో చదివిన తాను ఏడాదికి కోటి రూపాయల వేతనం పొందే స్థాయికి చేరుకున్నానంటే నిరంతరం శ్రమించడం వల్లనే సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరి చేతుల్లో మొబైల్ ఫోను ఉందని, తద్వారా ఆన్‌లైన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు చేసి మనతో పోటీ పడేవారితో భిన్నంగా కనిపించాలన్నారు. వైస్‌చాన్సలర్ చింతా సుధాకర్ మాట్లాడుతూ కష్టాలున్నాయని ఆగిపోతే ప్రగతి ఉండదన్నారు. కోర్సు పూర్తి చేసుకుని వెళుతున్న విద్యార్థుల విజయాలు మీ తరువాత తరానికి పాఠాలు కావాలన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020 మొట్టమొదట అమల్లోకి తెచ్చిన రాష్ట్రం ఏపీగా గుర్తుచేశారు. 18 ఏళ్లలోనే వందేళ్ల కిందట ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలతో వైవీయూ పోటీ పడుతోంద న్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసరు రఘునాథరెడ్డి విశ్వవిద్యాలయ ప్రగతి నివేదిక సమర్పించారు. రిజిస్ట్రార్ వైపీ వెంకటసుబ్బ య్య, డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, సైన్స్ డీన్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి, అకడమిక్ డీన్ దా ము తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





వైవీయూ వ్యవస్థాపక దినోత్సవంలో మాట్లాడుతున్న ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి, శాస్త్రీయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్

రాయచోటి(కలెక్టరేట్), మార్చి 23: జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసీసీ నిబంధనలు తప్పక పాటించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంసీసీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ పని చేయాలన్నా తప్పకుండా పర్మిషన్ ఉండాలన్నారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయ నేతలు ప్రవర్తించడం, మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థనా స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయడం, అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం వంటివి నిషిద్ధమన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలను అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసీసీ అతిక్రమించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు ఆర్పీలు, వలంటీర్లు, రాజకీయ పార్టీల నాయకుల వెంట ర్యాలీలో, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూడాలని, ఎవరైనా పాల్గొంటే వారిని వెంటనే సస్పెండ్ చేస్తామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్‌వో సత్యనారాయణ, ఆర్‌వోలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో శ్రీకాంత్‌రెడ్డి ఖాతాలోకి రూ.కోట్లు

మీడియా సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు సల్లావుద్దీన్, ఎంహెచ్‌పీఎస్ నాయకుడు సగీర్ ఆరోపణ


సమావేశంలో మాట్లాడుతున్న సల్లావుద్దీన్, సగీర్

రాయచోటిటౌన్, మార్చి 23: రాయచోటిలో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఖాతాలోకి వెళ్లాయని రాయచోటి మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు సల్లావుద్దీన్, మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకుడు సగీర్‌లు ఆరోపించారు. శనివారం వారు రాయచోటి టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుందని, బీజేపీ పొత్తు ఉంటేనే కేంద్రం రాష్ట్రానికి ఎక్కువ నిధులు ఇచ్చి సహకారం అందిస్తారన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శ్రీకాంత్‌రెడ్డికి ఓట్లు వేస్తే హిందూ, ముస్లింలు ఘర్షణలు పడి రాయచోటి నియోజకవర్గం వల్లకాడయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని ఓట్లు వేయడానికి ముస్లిం మైనార్టీలతో పాటు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సునీత, షర్మిల జగన్‌కు ఓటు వేయవద్దని ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలోనే రాయచోటిలో షాదీఖానా, ఈద్గాలను నిర్మించారన్నారు. ముస్లిం మైనార్టీలు తప్పకుండా టీడీపీకే ఓటు వేయాలన్నారు. ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టి అబద్దాలు చెప్పి శ్రీకాంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రాయచోటిలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా రాష్ట్రంలో చంద్రబాబును సీఎంగా చేసుకుంటామని తెలిపారు.

రాచమల్లు రాజరికాన్ని అంతం చేస్తాం

- రాచమల్లుకు టికెట్టు ఇవ్వద్దని చెప్పినా ఇచ్చారు.
- వైఎస్ మీద ఉన్న అభిమానం రాచమల్లు వల్ల నశించింది
- మేము తీసుకునే నిర్ణయానికి ప్రజా ఆశీస్సులు కావాలని విజ్ఞప్తి


ఐక్యత చాటుతున్న వైసీపీ అసమ్మతి నేతలు

ప్రొద్దుటూరు, మార్చి 23 : ప్రొద్దుటూరులో ప్రజా వ్యతిరేకిగా ముద్రపడ్డ రాచమల్లుకు టికెట్టు ఇవ్వద్దని చెప్పినా అధిష్ఠానం పెడచెవిన పెట్టి అతనికే టికెట్టు ఇచ్చిందని అందువల్లే రాచమల్లు రాజరికాన్ని అంతం చేయడానికి వైసీపీ అసమ్మతి వాదులమంతా ఏకమై నడుం బిగించామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వంగనూరు మురళీధర్‌రెడ్డి, ఇర్ఫాన్‌బాషా తెలిపారు. శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని శివచంద్రారెడ్డి ఆయిల్‌మిల్లులో వైసీపీ అసమ్మతి నేతల ఆత్మీయ సమావేశం కొనిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివచంద్రారెడ్డి మాట్లాడుతూ రాచమల్లు ప్రసాద్‌రెడ్డి చర్యల వల్ల ప్రొద్దుటూరులో వైఎస్ కుటుంబం పట్ల ఉన్న అభిమానం చెదిరిపోయిందన్నారు. రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పార్టీలో సెకండరీ లీడర్‌షిప్ లేకుండా అణగదొక్కాడన్నారు. కేవలం ప్రొద్దుటూరులో వైసీపీని రాచమల్లు కుటుంబ పార్టీగా మార్చాడన్నారు. అధికారం వచ్చాక రాచమల్లు ప్రొద్దుటూరులో భూదందాలు, ఇసుక దోపిడీ, క్రికెట్ మట్కా, పేకాటలను ప్రోత్సహించి వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇది మేము చెప్పేది కాదని ప్రొద్దుటూరులో టీ అంగళ్ల దగ్గర నుంచి బంగారు అంగళ్ల వరకు చర్చ జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే అనుచరులు తమకు అడ్డంగా ఉన్న వారిని ఎందరిని చంపారో ప్రభుత్వం విచారణ జరిపితే బయటపడుతుందన్నారు. అందువల్లే తామంతా ఆ పార్టీలో వుండాలా లేదా త్వరలో నిర్ణయించుకుంటామన్నారు. వంగనూరు మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా వైసీపీ కోసం అహర్నిశలు శ్రమించినా కేసులు పెట్టించుకుని జైళ్లకు వెళ్లినా ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుందని భావించామన్నారు. కానీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వస్తే ఇక్కడ రాచమల్లు, బంగారురెడ్డి, కిరణ్‌రెడ్డిల (ఆర్‌బీకే) ప్రభుత్వం వచ్చిందన్నారు. రాచమల్లు ఆయన సోదరుడు, బావమరిదికి తప్ప ఇక్కడ వైసీపీకి చెందిన ఎవ్వరికి ఏ అధికారం, గౌరవం లేదన్నారు. ఐదేళ్లలో సొంత పార్టీలోని మమ్మల్నే అనేక విధాలుగా వేధించి అవమానపరిచి దాడులు, కేసులు సైతం పెట్టించడానికి వెనుకాడని దుర్మార్గులు ఆ ముగ్గురూ అని విమర్శించారు. అందువల్లే వైసీపీ టికెట్టు ప్రొద్దుటూరులో రాచమల్లుకు తప్ప బీసీలలో ముందుకు వచ్చే వారికి గానీ మైనారిటీలకు గానీ శివచంద్రారెడ్డికి గానీ ఇవ్వమని కోరామన్నారు. కానీ మా గోడు పార్టీ అధిష్ఠానం సజ్జల ధనుంజయరెడ్డి, అవినాశ్‌రెడ్డిలు ఎవ్వరూ పట్టించుకోకుండా రాచమల్లుకు మద్దతు ఇచ్చారన్నారు. అందువల్లే ఇంక ఆ పార్టీలో ఉండదల్చుకోలేదన్నారు. త్వరలో తామంతా కలిసి ప్రొద్దుటూరును అన్ని విధాలా కాపాడే అభివృద్ధి చేయగల నాయకుడి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. మా నిర్ణయానికి మీ ఆశీర్వాదాలు కావాలని కోరారు. ఇందుకు ఆత్మీయ సభకు వచ్చిన వారంతా చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. ఆత్మీయ సభకు వెయ్యిమందికి పైగా కార్యకర్తలు, అభిమానులు వచ్చారు. సమావేశంలో పొట్టు లక్ష్మీరెడ్డి, బద్వేలు శ్రీనివాసులరెడ్డి, చిలకల క్రిష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, మాసనపల్లె నాగేశ్వరరెడ్డి, కొనిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్వేష రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

● సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు ● జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు ప్రజా సంఘాల ఘన నివాళి

గాలివీడు, మార్చి23: విద్వేష రాజకీయాల నుంచి దేశ భవిష్యత్తును కాపాడుకుందామని అన్నమయ్య జిల్లా సీపీఐ కార్యదర్శి పీఎల్ నరసింహులు పిలుపు నిచ్చారు. శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల సంస్మరణ దినాన్ని గాలివీడులో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముగ్గురు వీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశభక్తి స్ఫూర్తిని భగత్‌సింగ్ సుఖదేశ్, రాజ్‌గురు వారసత్వంగా నేటి యువత స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. నేడు మతో న్మాదం, విద్వేష రాజకీయాల ఆధిపత్యంలో దేశం నగిలిపోతున్నదన్నారు. నేడు అధికారంలో ఉన్న బీజే పీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారాన్ని ఎలా గైనా నిలుపుకోవాలని చేస్తున్న కుట్రలపై దేశ ప్రజలం దరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, డీహెచ్‌పీఎస్ నాయకులు హరి, చుక్క వీర భద్ర, నరసింహులు, గంగులమ్మ, సుధాకర్, శ్రీనివా సులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్: రీజెన్సీ నలంద స్కూల్‌లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్య క్షుడు నాగేశ్వర మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో భగత్‌సింగ్ లాంటి ఎందరో ధీర యువతీ, యువ కులు ప్రాణాలను విడిచారని, రాజ్‌గురు, సుఖదేవ్‌లు 23 ఏళ్ల వయస్సులోనే తమ నిండు ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారన్నారు.

ఈ ముగ్గురి విప్లవ వీర కిశోరాల త్యాగం విశ్వం ఉన్నత వరకు ప్రజా ఉద్యమాలను జ్వలింపజేస్తూనే ఉంటుందన్నారు. ఆర్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో బోయన పల్లిలో నివాళులర్పించారు. ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు, యువకులు ముందుకు సాగాలని, ప్రజావ్యతిరేక నిర్ణ యాలను, అరాచకాలను రూపుమాపేందుకు కృషి చేయాల న్నారు. ఆర్‌ఎస్‌యూ నాయకులు కళ్యాణ్, వంశీ, షాకీర్, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

రాయచోటి టౌన్: బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు సింహస్వప్నంగా నిలిచారని ప్రజా సంఘాల నేతలు అన్నారు. రాయ చోటి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బ వరం రామాంజులు, భాగ్యలక్ష్మి, ఫయాజ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగబసిరెడ్డి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. జాబీర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. .



గాలివీడు: భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



రాయచోటిలో నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు



రాజంపేటలో నివాళులు అర్పిస్తున్న ఆర్‌ఎస్‌యూ నేతలు

పబ్లిక్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రైల్వేకోడూరు బ్రాంచి మేనేజరు గారు నాకు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్ మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా షేక్ సాల్తాన్ తండ్రి ఇమాంసాహెబ్, ఖాళీవనం, జి.యస్.నగర్, రాజంపేట గ్రామం & పోస్టు, రాజంపేట మండలం కడపజిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా చెందిన వీరు క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిని రైల్వేకోడూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నందు తాకట్టు (మార్టిగేజ్) పెట్టుకొని లోన్ తీసుకొంటున్నారు. ఇందుకుగాను ఎవ్వరికైనను అభ్యంత రములు వున్న యెడల ఈ రోజు నుండి 7 రోజులు లోపు నాకుగాని లేదా శ్రీరామ్ ఫైనాన్స్‌కు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అభ్యంతరములు లేవని యెడల తీర్మానించ బడును. షెడ్యూలు : కడప డి. రాజంపేట సబ్.డి.లో చేరిన ఊటుకూరు గ్రామ పంచాయితీకి చెందిన ఊటుకూరు గ్రామ పొలంలోని జాగాకు నెంబరు వారి వివరం : సర్వేనెంబరు : 204/1 పైకి మాకుగల య 1.19 3/4 పైకి సర్వే నెం. 277.చ.లింకులుగల జాగాకు చెక్కుబంది కొలతల వివరము : తూర్పు - మేము వదిలిన బండ్ల రస్తా, పడమర : పెద్ద రామయ్యగారి పెంచలయ్య భూమి, ఉత్తరం- ఇంక మాకు బావిపట్టాలో ఉండబడిన బదువుజాగా, దక్షిణం : రోడ్డు

క్రిష్ణకుమార్, అడ్వకేట్, రాజంపేట

అన్నమాచార్యలో ఈసీఈ వర్క్‌షాపు

రాజంపేట, మార్చి 23 : మండల పరిధిలోని అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో పైథాన్ కోడింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై రెండు రోజుల వర్క్‌షాపు నిర్వహించారు. మహేంద్ర, ఐ.శరత్ రీసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించారు. కంప్యూటర్ లాంగ్వే జ్, పైథాన్ కోడింగ్‌పై ఉద్యోగాలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తుల్లో అన్ని రంగాల్లో ఉద్యోగాలు పొందడానికి పైథాన్ లాంగ్వేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ నాగరాజు, ఈఈఈ డాక్టర్ ఎంపద్మలత, టి.హరీష్, పి.శ్యామలాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి గెలుపే.. లక్ష్యం

రాజంపేట టౌన్, మార్చి 23 : రాజంపేట నియోజక వర్గంలో కూటమి అధినేతలు ఏ నిర్ణయం తీసుకున్నా తాము దానిని శిరోధార్యంగా భావించి విజయం కోసం కృషి చేస్తామని జనసేన నేత అతి కారి దినేష్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు జనసేనాని పవన్‌కళ్యాణ్ బీజే పీ, టీడీపీతో పొత్తు కుదుర్చుకున్నారన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలనే సంకల్పంతోనే ఈ పొత్తుకు అంగీకరించినట్లు తెలిపారు. రాజంపేట నియోజకవర్గ టికెట్టు ఏ పార్టీ నేతకు ఇచ్చినా తాము కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ సాధించే దిశగా కృషి చేస్తామన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని వైసీపీ పార్టీ దురాగతాలకు అడ్డుకట్ట వేస్తామని, రాజంపేటకు జిల్లా రాక పోవడం, మెడి కల్ కాలేజీ రాకపోవడం, అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నేత అతికారి దినేష్

PUBLIC NOTICE

ఇందుమూలముగా యావన్మంది తిరుపతి ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా! మా కక్షిదారులైన 1) S. సంపూర్ణమ్మ, W/o.Late S.రామక్రిష్ణమనాయుడు, 2). చారుమతి దేవి, W/o. క్రిష్ణమనాయుడు వీరికి GPA Holder Naveen వీర్లకు సంబంధించిన ఈ క్రింద కనపరచిన షెడ్యూల్ దాఖలా భూములకు సంబంధించి కామనిగుంట గా యుండి ప్రస్తుతం బైరాగిపట్టెడ రెసిడెన్షియల్ ఏరియాలో సర్వే నెం. 242/బిలో మొత్తం విస్తీర్ణం ఎ.9-82 సెంట్లులో విస్తీర్ణం ఎ.4-60 సెంట్లు గురించి 21-03-2024 మరియు 22-03-2024 తేదీలలో ఈనాడు దిన పత్రికలో "స్వామి హాథీరాంజీ మఠం" ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు ఇచ్చిన తప్పుడు సమాచారం మేరకు మరియు సదరు పేపరు వారికి ఉన్న అవగాహన మేరకు ఊహించిన కథనాలు ప్రచురితమయ్యాయి. అవి ఏమంటే, సర్వే నెం. 242/బి కామనిగుంట భూమి హాథీరాంజీ మఠం వారికి సంబంధించినదని, దీనిని 2015లో పెద్ద రంగయ్య, చిన్న రంగయ్య అను వారు మఠం నుంచి లీజుకు తీసుకొన్నారని దానిని నిబంధనలకు వ్యతిరేకంగా 'నవీన్' అనే వ్యక్తితో చేరి పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తూ వాటిని రియల్ ఎస్టేట్ భూములుగా మార్చేసారని, వీటిలో చాలా మంది రాజకీయ మరియు పోలీసు డిపార్ట్‌మెంట్ వ్యక్తులు ప్రమేయం వుందని, సదరు భూములపై కోర్టువారు స్టేటస్‌కో ఉత్తర్వులు ఇచ్చివున్నా కూడా, వాటిని లెక్కచేయకుండా కట్టడాలు అక్రమంగా చేపడుతున్నారని, అది గమనించిన మఠం అధికారులు తెలుసుకొని, వారి సిబ్బంది అయిన మధు, కిరణ్ లు ఫోటోలు తీసేందుకు వెళ్లగా ఆ సమయంలో నవీన్ మరియు మరో ఇద్దరు కలిసి పై తెల్పిన సిబ్బందిని ఒక గదిలో వేసి దారుణంగా కొట్టి, వారి చేతిలో బలవంతంగా డబ్బులు పెట్టి ఫోటోలు తీసి, మీరు మా నుంచి లంచం తీసుకున్నారని ఆ విధంగా అధికారులకు రిపోర్టు చేస్తామన్నట్లుగా బెదిరించి తరిమారని ఈ విషయం తెలుసుకున్న ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు, నవీన్ మరియు అతని అనుచరులపైన తగు చర్యలకు, జిల్లా కలెక్టర్, యస్.పి. దేవాదాయ శాఖ కమీషనర్కు ఫిర్యాదు చేసారని, మొత్తానికి సదరు భూమి మఠం వారికి సంబంధించిన భూమి అని ప్రజలను నమ్మించే విధంగా పై తెలిపిన రెండు రోజులు పత్రికలో ప్రచురించడమైనది.

పేపర్లో వచ్చిన కథనాలను/ఆరోపణలను ఖండిస్తూ, దానికి మా క్లయింట్స్ తరుపున వివరణ ఏమిటంటే:-

1908వ సంవత్సరంలో హాథీరాంజీ మఠం తరుపున మహంతు ప్రయాగాదాస్ జీ, సర్వే నెం. 242/బిలో విస్తీర్ణం 4-60 సెంట్లు భూమిని మీగడ గోపాలయ్యకు శుద్ధ విక్రయం చేసినారు. తరువాత 1936వ సంవత్సరంలో సదరు మీగడ గోపాలయ్య సండ్ర మునస్వామి నాయుడుకు సదరు భూమిని అమ్మివేసినారు, తదుపరి సదరు సండ్ర మునస్వామి నాయుడు ఈ భూమిపై తన కుమారుడైన సండ్ర రామక్రిష్ణమనాయుడు గారి పేరిట 1959వ సంవత్సరంలో వీలునామాను రిజిస్టరు చేయించియిచ్చినారు. సదరు సండ్ర మునస్వామినాయుడు మరణించిన పిదప, పై తెలిపిన వీలునామా ద్వారా సండ్ర రామక్రిష్ణమనాయుడు కు సంక్రమించి, సదరు రామక్రిష్ణమనాయుడు సర్వ హక్కులతో అనుభవించుకొనుచూ ఉండి, సదరు సండ్ర రామక్రిష్ణమనాయుడు గారు 16-11-2022వ తేదీన మరణించినారు. అతను మరణించిన పిదప, అతని కుటుంబ సభ్యులైన యస్. సంపూర్ణమ్మ (భార్య) మరియు పి.చారుమతి దేవి (కుమార్తె)లకు వారసత్వ రీత్యా సంక్రమించి, సర్వహక్కులతో అనుభవించుకొనుచూ పై తెలిపిన భూమిలో సంపూర్ణమ్మ మరియు పి. చారుమతి దేవిలు కలిసి, గౌరవ Andhra Pradesh High Courtలో Writ Petition వేసియున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు మరియు ఇతర అధికారులను పై W.P.ని నమోదు చేసి, సదరు భూములను రిజిస్ట్రేషన్స్‌కు అనుమతిని ఇవ్వవలసినదిగా కేసును వేయడమైనది. ఈ షెడ్యూలు దాఖలా భూములు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు 01-02-2022వ తేదీన Govt. of A.P. Memo No. REV. 01 - REG-SOCIRC (CCHC) / 825/2022 - REGN-1 ద్వారా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. తరువాత సదరు భూమికి సంబంధించిన వ్యవహారాలను చూసుకొనేందుకు వీలుగా చట్టప్రకారం నవీన్ అనే వ్యక్తికి 2023వ సంవత్సరంలో రిజిష్టరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దీడును నవీన్ పేరిట రిజష్టరు చేసియివ్వడమైనది. సదరు జి.పి.ఏ. ప్రకారం కొన్ని ప్లాటు జాగాలను ఇతరులకు విక్రయించినారు. కొనుగోలు చేసిన వ్యక్తులు వారి వారి ఇంటి జాగాలను అనుభవించుకొనుచున్నారు.

పైన వివరించిన ప్రకారం మరొక్క సారి మా కక్షిదారులు తరుపున తెలియజేయడం ఏమనగా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి గ్రామ లెక్కదాఖలా, కామనిగుంటగా యుండి ప్రస్తుతం బైరాగిపట్టెడ రెసిడెన్షియల్ ఏరియా సర్వే నెం. 242/బిలో విస్తీర్ణం ఎ.4-60 సెంట్లు భూమిపై "స్వామి హాథీరాంజీ మఠం" భూమి ఎంతమాత్రమూ కాదు. ఈ భూమి పూర్తిగా ప్రైవేటు భూమి. హాథీరాంజీ మఠం వారికి, పెద్ద రంగయ్య మరియు చిన్నరంగయ్యలకు ఉన్న వ్యవహారాలకు మా క్లయింటుకు ఎలాంటి సంబంధం లేదు. 1908లో మఠం వారు అమ్మివేసిన భూమిని, లీజుకు ఇచ్చినారని చెప్పడం, పై తెలిపిన హక్కుదారులను ఆక్రమణదారులు అని అనడం, దీనిని అన్యాక్రాంతం చేసినారని చెప్పడం, ఏదో విధంగా కోట్లు విలువ చేసే భూములను మఠం వారే దౌర్జన్యం చేసి, ఆక్రమించాలని చూడడం చట్టరీత్యా నేరము, లీగల్ ఒపీనియన్ తీసుకొనకనే సదరు న్యూస్ పేపర్ వారు తప్పుడు న్యూస్ ను కవరేజ్ చేసి, ప్రజలను తప్పు త్రోవ పట్టించడమే కాకుండా, కోర్టు ప్రాసెస్‌ను కూడా అబ్యూస్ చేయడం, ల్యాండ్ కొనాలని వచ్చే కొనుగోలుదారులను కొననీయకుండా భయభ్రాంతులకు గురిచేయడం, తద్వారా ల్యాండ్ యజమానులకు ఆర్థికంగా, సామాజికంగా నష్టము కలిగించడంపై, ఈనాడు సంస్థపైన, మఠం అధికారులపైన తగు రీత్యా సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకొంటామని మా క్లయింట్స్ తరుపున తెలుపుతూ, సర్వే నెం. 242/బి విస్తీర్ణం ఎ. 4-60 సెంట్లు భూమి ప్రైవేటు భూమి అని మరొక్క సారి తెలియజేస్తూ, హాథీరాంజీ మఠం వారికి భూమికి గాని, సదరు పెద్ద రంగయ్య, చిన్న రంగయ్యలకు గాని ఈ షెడ్యూలు దాఖలా భూమికి గాని ఎలాంటి సంబంధం లేదని తెలియజేయడం జరిగింది.

షెడ్యూలు : చిత్తూరు జిల్లా, తిరుపతి సబ్.డి., చంద్రగిరి తాలూకా నెం. 29 తిరుపతి గ్రామ లెక్కదాఖలా కామనిగుంటలో T.D. No. 2931, S.No. 242/B లో విక్రయ విస్తీర్ణం ఎ.4-60 సెంట్లు భూమికి హద్దులు, తూర్పు : అవిలాల గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 148లోని మఠం భూమి, పడమర : అవిలాల గ్రామ లెక్కదాఖలా సర్వే నెం. 242/బిలో మఠం వారు నిలుపుకున్న భూములు, ఉత్తరం : పెద్ద చెరువు క్రింద పట్టెడతోట, దక్షిణం : తిరుపతి పెద్ద చెరువు కలుజు కాలువ ఈ మధ్య విస్తీర్ణం ఎ.4-60 సెంట్లు భూమి యావత్తు పూరా.

PARITALA SYAM KUMAR, B.Com., B.L.,
K. JAYACHANDRA RAJU, M.A., B.L.,
ADVOCATES
2nd Cross, Royal Nagar,R.C. Road, Tirupati. **Cell: 9440799637**

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



సుండుపల్లె: ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో

పెనగలూరు: ఓటర్లతో మాట్లాడుతున్న సీఐ మంజునాథ రెడ్డి



పెనగలూరు, మార్చి23 : ప్రతి పౌరుడు తన ఓటును నిర్భయంగా వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట రూరల్ సీఐ మంజునాథరెడ్డి తెలిపారు. శనివారం కాకర్లవారిపల్లె, వెంకటనారాయణపల్లె, ముద్రపల్లె, అరుంధతి వాడ, గోవిందంపల్లె, లక్ష్మీపురం గ్రామాల్లో ఎస్ఎస్‌బీ స్పెషల్ ఫోర్స్ పోలీసులతో నాలుగు కిలోమీటర్ల దూరం కవాతు నిర్వహించి ప్రజలను జాగృతం చేశారు. ఈ సందర్భంగా గో విందంపల్లె రచ్చబండ వద్ద ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఏవైనా సభలు, సమావేశాలు జరుపుకోవాలంటే ఎన్నికల అధికారుల అనుమతు లు తీసుకోవాలని తెలిపారు. సంఘవిద్రోహ శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనగలూరు ఎస్ఐ ఈఎస్ సుభాష్‌చంద్రబోస్, ఏఎస్ఐలు మల్లికార్జునవరప్రసాద్, రాముడు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, కానిస్టేబుళ్లు రామరాజు, మల్లి కార్జున, రవి తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: భాగంపల్లి గ్రామ పంచాయతీలో మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ ఓటు హక్కుపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. రాజకీయ నేతలు ఎవరైనా బెది రించినా భయపెట్టిన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరా రు. ఓటు హక్కును వినియోగించుకోవడం మన హక్కు. ఐదేళ్లు పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఓటర్లకు మాత్ర మే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

చిన్నమండెం,మార్చి 23: మండలంలోని జాతీయ రహదారి, కేశాపురం చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు ఎస్ ఐ రమేశ్‌బాబు తెలిపా రు. సరైన పత్రాలు లే కుండా డబ్బు, బంగారు, వెండి వంటి విలువైన వస్తువులు తనిఖీల్లో బయట పడితే కేసు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచు కొని సరైన పత్రాలు లేకుండా డబ్బులను తరలించరాదని ఆయన సూచించారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ రమేశ్‌బాబు

శివాలయ నిర్మాణానికి విరాళాల సేకరణ

ఓబులవారిపల్లె, మార్చి 23: మండలంలోని గోవిందంపల్లె గ్రామ పంచాయతీలోని కడియాలవారిపల్లెలో శివాలయ నిర్మా ణానికి శనివారం విరాళాల సేకరణ ప్రారంభించారు. కాగా, మొదటి రోజే ప్రజలు రూ.72 లక్షలు విరాళం ప్రకటించారని గ్రామస్తులు తెలిపారు. రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలు, పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు.

గోడౌన్ల తనిఖీ

రాయచోటిటౌన్, మార్చి 23: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా శనివారం ఎస్సీసీ నోడల్ అధికారి, రాయ చోటి మున్సిపల్ కమిషన్ వాసుబాబు రాయచోటి పట్టణంలోని పలు ట్రావెల్స్, బట్టల గొడౌన్లను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున వస్త్ర దుకాణాల యాజమానులు సరైన బిల్లులు, ఇన్‌వాయిస్‌లతో మాత్రమే చీరలు వంటివి పెద్ద మొత్తంలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ జోసెఫ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున తది తరులు పాల్గొన్నారు.



ట్రావెల్స్ గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న నోడల్ అధికారి వాసుబాబు

వెంకటేశ్వర స్వామికి పూజలు

సుండుపల్లె, మార్చి 23: ముడుంపాడు పంచాయతీ ఆరోగ్య పురంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామిని శనివారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీ పంలోని ఆంజనేయస్వామికి పూజలు చేశారు. అన్నదానం చే శారు. అర్చకుడు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పోలింగ్ బూత్‌లపరిశీలన

పుల్లంపేట, మార్చి23 : మండలంలోని దొండ్లో పల్లె, కొమ్మనవారిపల్లె, పి.వి.జి.పల్లె, కొత్తపేట పోలింగ్ కేంద్రాలను శనివారం ఎన్నికల రి టర్నింగ్ అధికారి లీలా రాణి పరిశీలించారు. వసతు లన్నీ ఏర్పాటు చేడాలన్నారు. తహసీల్దారు వెంకట నారాయణ, ఆర్ఐ నవీన్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈఆర్‌వో లీలారాణి

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

ఓబులవారిపల్లె, మార్చి 23 : పోషణ్ పఖ్వాడాలో భాగంగా నూకనపల్లె గ్రామ పంచాయతీలో శనివారం గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ సిబ్బంది పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అనసూయమ్మ, నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు, విమల, సుభాషిణి, నాగమణి, గీత అలాగే పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంగమ్మకు పూజలు

సుండుపల్లె, మార్చి 23: మండల కేంద్రానికి సమీపంలోని బండకాడ ఈడిగపల్లి వద్ద ఉన్న గంగమ్మ ఆల యంలో శనివారం పూజలు నిర్వహిం చారు. రాత్రి అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. శనివారం ఉదయం 108 పళ్లేల్లో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. చుట్టుప్రక్కల గ్రామా ల భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.



అమ్మవారికి సమర్పించిన ప్రసాదాలు

ఇందిరమ్మ అభయం.. నిరుపేదలకు వరం

రాజంపేట టౌన్, మార్చి 23: ఇందిరమ్మ అభయం పథకం నిరుపేదల పాలిట వరంలాంటిదని పీసీసీ కార్యవర్గ సభ్యుడు అత్తింజేరి శ్రీనాథ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని గుండ్లూరు ,కోనరాచ పల్లె, ఎస్సీ కాలనీల్లో ఇంటింటికి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ కరపత్రాలను అందజేసి తాము అధికారంలోకి వస్తే అమలు చేసే సం క్షేమ పథకాలను వివరించారు డీసీసీ ప్రధా న కార్యదర్శి శ్రీకాంత్, డీసీసీ కార్యదర్శి పాండు రంగయ్య, రాజంపేట మండల కాంగ్రెస్ నేతలు వంశీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న అత్తింజేరి శ్రీనాథ్

కార్యకర్తలకు టీడీపీ అండ

చిట్వేలి, మార్చి 23 : కార్యకర్తల కు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని టీడీపీ మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌రాజు, రాజంపేట పార్ల మెంటు టీడీపీ అధికార ప్రతినిధి బాలకృష్ణ యా దవ్ అన్నారు. శనివారం గూ డూరు నియోజక వర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని టీడీపీ చిట్వేలి మండల అధ్యక్షుడు కె.కె.చౌదరితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి కార్య కర్తకు టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.



నారా భువనేశ్వరిని కలిసిన చిట్వేలి టీడీపీ నేతలు

'గురుకులం'లో జిల్లా ఐదవ అదనపు జడ్జి తనిఖీలు

రాయచోటిటౌన్, మార్చి23: పట్టణ పరిధిలోని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలను శని వారం మధ్యాహ్నం 12.30 గంటలకు జిల్లా ఐదవ అదనపు జడ్జి కృష్ణన్‌కుట్టి తనిఖీ చేశారు. పాఠశాల లోని రికార్డులను పరిశీలించి, సంబంధించిన వసతు లపై ఆరాతీశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యా ర్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డార్మిటరీ, వంటగది, స్టోర్ రూమును పరిశీలించి కూరగాయలు, భోజన వసతులపై ఆరా తీశారు. క్రమం తప్ప కుం డా డాక్టర్ వస్తున్నారా అని తెలుసుకున్నారు. పిల్లల చదువుతో పాటు భోజనాలు సక్రమంగా అంది స్తు న్నారా.. టీచర్లు విధులకు సక్రమంగా వచ్చి బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో పిల్లలు బాగా చదువుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న జడ్జి కృష్ణన్‌కుట్టి

దండువారమ్మ తిరుణాల ప్రారంభం

రాయచోటిటౌన్, మార్చి 23: పాతరాయచోటిలో శనివారం దండువారమ్మ తిరుణాల ప్రారంభమైంది. శని, ఆదివారాల్లో నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రజలు అమ్మవారికి పూజలు, అభిషేకాలు నిర్వహించి నైవేద్యాలు సమ ర్పించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యా హ్నం అన్నదానం చేశారు. రాత్రికి విద్యుత్ దీపాలతో అలంక రించిన చాందినీ బండ్లు బ్యాండు మేళాలు, చెక్కభజనలతో వై భవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలని స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు గువ్వల రంగయ్య, గువ్వల నాగేశ్వర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో దండువారమ్మ

నేటి నుంచి నీలకంట్రావుపేట దర్గా ఉరుసు

రామాపురం, మార్చి23: మండలంలోని నీలకంట్రావు పేట పంచాయతీ సమీపంలోని శ్రీసాయినగర్‌లో వెలసిన సమర్థ సద్గురు దర్గా స్వామీజీ ఆశ్రమంలో సద్గురు హజరత్ దర్బార్ అలీషావలి, రహంతుల్లా అలైబాబా జలీల్ మస్తాన్‌వలీ బాబా గార్ల ఉరుసు ఉత్సవం 24వ తేదీ ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు భక్తులు సత్యంస్వామి తెలిపారు. ఆదివారం గంధం, సోమవారం జెండా మెరవణి ఉరుసు, మంగళవారం తహలీల్ ప్రసాదము ఇవ్వను న్నట్లు తెలిపారు. సోమవారం రాత్రి 10 గంటలకు నాగపూర్‌కు చెందిన నసీంజానీ, కర్ణాటకకు చెందిన సిమ్ ర్యాతాజ్‌ల మధ్య గొప్ప ఖవ్వాలి పోటీలు నిర్వహిస్తారన్నారు. ఉరుసుకు వచ్చిన భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.



నీలకంట్రావుపేట దర్గా

మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

గాలివీడు, మార్చి23: మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధిలో శిథిలావస్థలో ఉన్న మల్లికార్జునస్వామి ఆలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవదాయశాఖ అధికారి సీ. విశ్వనాథ్ తెలిపారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన కమిటీ సభ్యులతో కలిసి వెంకటేశ్వరస్వామి, మల్లికార్జునస్వామి, గంగమ్మ ఆలయాలు, కోనేరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మల్లికార్జునస్వామి ఆలయ పునర్ని ర్మాణానికి ప్లాన్, ఎస్టిమేషన్‌ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) దేవాదాయ ధర్మాదాయశాఖ వారికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం కోదండ రామాలయంలో ప్రహరీ గోడ, రాజగోపురం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, అర్చకులు నాగఫణికిశోర్‌శర్మ, వీరా రెడ్డి, రెడ్డిరిషికేశ్, మణికుమార్, హరికృష్ణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పరిశీలనకు వచ్చిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

మోడల్ కాలేజీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లక్కిరెడ్డిపల్లె మార్చి 23; మండలంలోని ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. .2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్‌లో అప్పగించాలన్నారు. ఉచితంగా ఎలాంటి ఫీజులు లేకుండా ఆంగ్లమాధ్యమంలో విద్యా బోధన అందిస్తామని ఆయన తెలిపారు. ఆ

గురుకులంలో ప్రవేశాలకు 31 వరకూ పొడిగింపు

ఓబులవారిపల్లె, మార్చి23 : మండలంలోని ముక్కావారిపల్లె ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో అన్ని సీటు, 6, 7, 8వ తరగతుల్లో మిగిలివున్న సీట్లకు మార్చి 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు హెచ్‌టీటీపీ://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ లో చెయ్యాలన్నారు. ఉచిత వసతి, నాణ్యమైన విద్య, క్రీడలలో ప్రత్యేక శ్రద్ధ తమ పాఠశాల ప్రత్యేకత అని, ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఎరువుల బస్తాలపై ఫొటోలు తొలగించాలి

రాయచోటి(కలెక్టరేట్), మార్చి23: జిల్లాలో రైతులకు పంపిణీ చేస్తున్న ఎరువుల బస్తాలపై రాజకీయ పార్టీ నాయకుల ఫొటోలు ఉండకూడదని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయించే దుకాణాల్లో రాజకీయ సంబంధమైన ఫొటోలు, బ్యానర్లు తొలగించాలన్నారు. ఎరువుల బస్తాలపై ప్రధాన మంత్రి ఫొటో ఉంటే వెంటనే కప్పి వేయాలన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

చిన్నమండెం, మార్చి23: మండలంలోని బోనమల గ్రామ పంచాయతీలో కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... శనివారం తెల్లవారుజామున అడవి ప్రాంతం నుంచి చుక్కల దుప్పి గోనుమల్ల నగిరిలో ప్రవేశించడంతో వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. గ్రామస్తుల సమాచారం మేరకు నగిరికి చేరుకున్న ఫారెస్టు అధికారులు దుప్పిని చిన్నమండెంలోని వెటర్నరీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని పశువైద్యుడు గణేశ్ తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పంచనామా చేసి కళేబరాన్ని ఖననం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ నాగరత్నమ్మ, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.



దుప్పి మృత కళేబరం

చింతచెట్టుకు నిప్పు

సుండుపల్లె, మార్చి 23: మండలంలోని పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీ బెస్తపల్లి సమీపంలో చింతచెట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పం టించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. శని వారం ఉదయం చెట్టుకు మంటలు అంటుకున్నా యంటూ వాహనదారులు గ్రామస్తులకు సమా చారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పినట్లు స్థానికులు తెలిపారు. పురాతన చింతచెట్టుకు నిప్పంటించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలి

రాజంపేట, మార్చి23 : విద్యార్థులే క్రీ డలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో నూ రాణించాలని పలువురు ప్రముఖులు అన్నారు. శనివారం రాత్రి రాజంపేట మండలం అన్నమయ్య 108 అడుగుల విగ్రహం సమీపంలో ఉన్న శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. డీఎస్పీ చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫ్యాకల్టీలు ఎం.సుధాకర్‌రావు, ఆర్.శ్రీనివాసరాజు, కె.శంకర్‌రాజు, ప్రిన్సిపాల్ విజయనిర్మల, బీవీఎన్ కరస్పాండెంటు రాము తదితరులు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆ విద్యాసంస్థల చైర్మన్ కొండూరు శరత్‌కుమార్‌రాజు, మేనేజింగ్ డైరెక్టర్ కె.భరత్‌కుమార్‌రాజు పర్యవేక్షించారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

నీటి పరిస్థితిపై వారంలో నివేదిక ఇవ్వాలి



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీటి ఎద్దడిపై సమీక్ష చేస్తున్న కలెక్టర్ షన్మోహన్

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 23: రానున్న నెల రోజుల పాటు జిల్లాలో ఎలాంటి తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని, నీటి ఎద్దడి తలెత్తితే వాటిని పరిశీలించి ప్రతిపాదన రూపొందించాలని కలెక్టర్ షన్మోహన్ అన్నారు. శనివారం ఆయన తనక్యాంపు కార్యాలయం నుంచి ఎంపీడీవోలు, ఏఈలు, ఇతర నీటి సరఫరాల వ్యవస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలుచేపట్టాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. చెరువుల్లో, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన వనరుల్లో ప్రస్తుతమున్న నీటి పరిస్థితి, నెల రోజుల వరకు చేపట్టాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలన్నారు. గ్రామీణ, పట్టణ నీటిసరఫరాకు సంబంధించిన పైపులైన్లు, ఇతరత్రా వాటి మరమ్మతులు అవసరమైన అంచనాలు రూపొందించాలన్నారు. నీటి సరఫరాల వ్యవస్థకు తప్ప ఇతరత్రా అవసరాలకు ఎక్కడైనా నీరందిస్తుంటే దాన్ని నిలుపుదల చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 4122 చెరువుల్లో నీటి నిల్వల పరిస్థితిలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జడ్పీ సీఈవో గ్లోరియా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రామయ్య, ఇరిగేషన్ ఈఈ నాగభూషణం, డీపీవో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల్లో ముగ్గురి డీబార్

చిత్తూరు (సెంట్రల్), మార్చి 23: చిత్తూరులోని సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం జరిగిన టెన్త్ ఫిజికల్ సైన్స్ పరీక్షల్లో ముగ్గురిని డీబార్ చేసినట్లు జిల్లా పరిశీలకుడు మస్తానయ్య తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ సరిగా లేదని.. సెంటర్ల నిర్వాహకులపై దృష్టి సారించినట్లు తెలిపారు. చిత్తూరులోని కన్నన్ స్కూల్, గిరింపేట మున్సిపల్ స్కూల్ సెంటర్లలోని చీఫ్ సూపరింటెండెంట్లను మార్చి వేసినట్లు తెలిపారు. కాగా, శనివారం జరిగిన పరీక్షల్లో 21,767 మంది విద్యార్థులకు గాను 21,210 మంది హాజరు కాగా, 557 మంది గైర్హాజరైనట్లు డీఈవో దేవరాజు, పరీక్షల సహాయ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు.

రూ.3 లక్షల నగదు పట్టివేత.. అప్పగింత



నగదు వివరాలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

వి.కోట, మార్చి 23: ఆంధ్రా- తమిళనాడు సరిహద్దులోని నాయకనేరి చెక్‌పోస్టు వద్ద రూ.3లక్షల నగదును శనివారం పట్టుకున్నారు. బోయచిన్నాగనపల్లెకు చెందిన గుణశేఖర్ టెంపోను వి.కోట పోలీసులు తనిఖీ చేయగా.. రూ.3 లక్షల నగదు పట్టుబడింది. 20 మంది రైతుల పేర్లతో మార్కెట్‌కు సంబంధించిన బిల్లులు ఉండడంతో ఆ నగదును తిరిగి అతడికే అప్పగించారు.



గంగాధరనెల్లూరు హైస్కూల్ మలుపు వద్ద లైట్ల వెలుతురులో వస్తున్న వాహనదారులు

మంచు కురిసే.. ఎండాకాలం!

ఎండాకాలం.. తెల్లవారుజామున పొగమంచు కప్పేస్తోంది. గంగాధరనెల్లూరు మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఉదయం 7గంటలకు వరకు పొగమంచు కప్పుకోవడంతో వాహనదారులు లైట్ల వెలుతురులోనే రాకపోకలు సాగించారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఎండ తీవ్రంగా మారింది. మధ్యాహ్నం 12 నుంచి 2.30 గంటల వరకు రహదారుల్లో రాకపోకలు లేక నిర్మానుష్యంగా కనిపించాయి.

- గంగాధరనెల్లూరు



మోతరంగనపల్లె వద్ద..



విజయవాడలో జరిగిన వర్క్‌షాప్‌కు హాజరైన జిల్లా నాయకులు

టీడీపీలో జోష్

- ఇప్పటికే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులపై స్పష్టత
- తాజాగా వారికి చంద్రబాబు దిశానిర్దేశం

చిత్తూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో కొత్త జోష్ నెలకొంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో అభ్యర్థులను ఖరారు చేసిన టీడీపీ అధిష్ఠానం, తాజాగా చిత్తూరు ఎంపీ అభ్యర్థిని కూడా ప్రకటించింది. దీంతో పాటు అభ్యర్థులతో చంద్రబాబు విజయవాడలో శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో దిశానిర్దేశం చేశారు. చిత్తూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులు పులివర్తి నాని, గురజాల జగన్మోహన్, గాలి భానుప్రకాష్, మురళీమోహన్, థామస్ తదితరులు జిల్లా నుంచి హాజరయ్యారు. సోమవారం నుంచి కుప్పం, పలమనేరులో చంద్రబాబు పర్యటన ఉన్న నేపథ్యంలో ఆ నియోజకవర్గాల నాయకులు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ టీడీపీ జోరుగా జనంలోకి వెళ్తోంది.

వేవ్ ఉందని నిర్లక్ష్యం వద్దు

టీడీపీ, జనసేన, బీజేపీ వేవ్ ఉందని, సులువుగా గెలిచి పోతామనే నిర్లక్ష్యం వద్దు.. మరింత శ్రమించాలి. మిత్రపక్షాలతో సమన్వయం ముఖ్యం. వైసీపీ నేతల తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తి చూపించండి. కోడ్ ఉల్లంఘనల మీద సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి. మన న్యాయవాద బృందాల సేవలను వినియోగించుకోండి.

- జిల్లా అభ్యర్థులు, నేతలతో చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఈసారి లక్ష మెజార్టీ లక్ష్యంగా ఎన్నికల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రేణులు శ్రమిస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ వ్యూహాలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటున్నారు. ఆ మధ్య సీఎం జగన్ హంద్రీనీవా నీళ్లను వదిలిన తీరు వెనుక నిజాలను బయటపెట్టి ఇదంతా డ్రామా అని టీడీపీ నేతలు నిరూపించారు.
- పలమనేరులో మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఒకటికి రెండుసార్లు ఇంటింటి ప్రచారం చేశారు. వైసీపీ తరపున మళ్లీ వెంకటేగౌడకు టికెట్ రావడం టీడీపీకి అనుకూలిస్తుందని అమర్ వర్గం భావిస్తోంది.
- పూతలపట్టు నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా టీడీపీ జెండా ఎగరేయాలని పార్టీ శ్రేణులు కంకణం కట్టుకున్నారు. అభ్యర్థి మురళీమోహన్ పార్టీలో సీనియర్లను కలుపుకొని పోతున్నారు. పార్టీకి దూరంగా ఉన్నవారిని మళ్లీ ఆహ్వానించి గెలిపించాలంటూ కోరుతున్నారు.
- జీడీనెల్లూరులో అనేకమార్లు వైసీపీ తమ అభ్యర్థిని మార్చడం, వైసీపీలో వర్గాలు ఉండడం టీడీపీకి అనుకూలించే అంశాలు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి థామస్ ప్రచారంలో దూసుకుపోతున్నా..పార్టీలో సీనియర్లను కలుపుకొని పోవడం లేదని, తద్వారా చాలామంది పార్టీకి దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది.
- చిత్తూరులో గురజాల జగన్మోహన్‌ను గెలిపించుకునేందుకు మిత్రపక్షాల నాయకులంతా సిద్ధమయ్యారు. వైసీపీ అభ్యర్థి, ఎర్రచందనం స్మగ్లర్ విజయానందరెడ్డిని ఎలాగైనా ఓడించాలని చిత్తూరు పాలనలో ముద్ర వేసిన రాజకీయ కుటుంబాలన్నీ ఏకమయ్యాయి.
- పుంగనూరులో టీడీపీ శ్రేణులు కసి మీద ఉన్నారు. మంత్రి పెద్దిరెడ్డి ఈ ఐదేళ్లలో చేసిన అక్రమాలతో పాటు తమను అక్రమ కేసులతో వేధించిన తీరును గుర్తు చేసుకుంటున్నారు. చల్లా రామచంద్రారెడ్డిని గెలిపించుకోవాలని శ్రమిస్తున్నారు. ఇక్కడ బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.
- నగరిలో రోజా మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో పాటు సొంత పార్టీ నాయకులు కూడా ఆమె కోసం పనిచేయబోమని బహిరంగంగా చెబుతుండటం టీడీపీకి అనుకూలించే అంశాలు. దీనికితోడు భానుప్రకాష్ తండ్రి ముద్దుకృష్ణమనాయుడిని తలపిస్తూ గ్రామాల్లో తిరుగుతున్నారు.
- చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు ఇప్పటికే ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులతో కలిసి పర్యటిస్తున్నారు. ఉన్నతస్థాయి అధికారిగా పనిచేసిన ఈయన అందరినీ సమన్వయం చేసుకుంటూ సాగుతున్నారు. 1984 నుంచి 2019 వరకు పదిసార్లు చిత్తూరు లోక్‌సభకు ఎన్నికలు జరగ్గా ఏడుసార్లు టీడీపీ, రెండుసార్లు కాంగ్రెస్, ఓ సారి వైసీపీ గెలిచింది.

ఆ ఇద్దరే నా భర్తను చంపేశారు

- వన్ టౌన్ పోలీసు స్టేషన్ వద్ద భార్య, బంధువుల ధర్నా
- అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు
- అనుమానితులను విచారిస్తున్న పోలీసులు



వన్‌టౌన్ స్టేషన్ వద్ద ధర్నాలో రోదిస్తున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు





స్టేషన్ వద్ద కుప్పకూలిన మృతుడి భార్య, తల్లి - సుధాకర్ (ఫైల్ ఫొటో)

చిత్తూరు, మార్చి 23: మినీ లారీ వాహన యజమాని, ఆటో డ్రైవర్ కలిసి తన భర్తను చంపేశారని మంజుల ఆరోపించారు. అతడు డ్రైవింగ్‌కు వెళ్లగా.. శవాన్ని ఆటోలో ఇంటికి తీసుకొచ్చారని, అనుమానం వచ్చి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త మృతికి కారణమైన ఆ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలంటూ చిత్తూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం కుటుంబీకులు, బంధువులతో కలిసి ఆమె ధర్నా చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జీడీనెల్లూరు మండలం పాచిగుంట దళితవాడకు చెందిన సుధాకర్(42) నాగరాజు వద్ద మినీ లారీ డ్రైవరుగా కొన్నేళ్లుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో బాడుగకు వెళ్లిన సుధాకర్ శనివారం కొంగారెడ్డిపల్లె వద్ద రోడ్డు పక్కనే వాహనాన్ని ఆపి మద్యం తాగారు. ఆ మత్తులో అలాగే పడుకుని ఉండిపోవడంతో వాహన యజమాని నాగరాజు వెతుక్కుంటూ అక్కడికి వచ్చారు. మద్యం మత్తులో లారీలోనే పడుకుని ఉన్న సుధాకర్‌ను చూసి.. మృతుడికి వరుసకు బావమరిది అయిన ఆటో డ్రైవర్ రఘుకు ఫోన్ చేసి పిలిపించారు. సుధాకర్‌ను ఆటోలో తీసుకెళ్లి ఇంటి వద్ద వదిలేయాలని చెప్పారు. దాంతో తన ఆటోలో అతడిని పాచిగుంటకు తీసుకెళ్లారు. ఇంటి వద్ద మృతుడి భార్య లేపినా సుధాకర్ లేవకపోవడంతో సమీపంలోని తూగుండ్రం ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దాంతో మృతుడి బంధువులు చిత్తూరు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద స్థితిలో మృతిగా వన్‌టౌన్ ఎస్‌ఐ షేక్షావలి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని సీఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. కాగా మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి మృతుడి కుటుంబీకులు, బంధువులు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. 'నా భర్త సుధాకర్‌ను వాహన యజమాని నాగరాజు చంపేశాడు. నా భర్తకు, ఓనర్‌కు మధ్య కొంతకాలంగా తగాదా ఉంది. ఈ తగాదా కారణంగానే చంపేసి ఉంటాడు. చంపేసిన తరువాత బంధువైన రఘు ఆటోలో ఇంటికి పంపించాడు. ఈ వ్యవహారంలో రఘుకు కూడా సంబంధం ఉంది' అంటూ మృతుడి భార్య మంజుల ఆరోపించారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారించి తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 23: జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత నోడల్ ఆఫీసర్లపై ఉందని ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ అన్నారు. శనివారం ఎంపీడీవోలు, నోడల్ అధికారులు, ఇతర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు స్థలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న చిన్నపాటి ప్రచార సామగ్రికి అనుమతి ఉంటుందని, శాశ్వత ఏర్పాటుకు అనుమతి ఉండదని చెప్పారు. ప్రవర్తన నియమావళిని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో రాతలు, కటౌట్లు, బ్యానర్లు ఉంటే తొలగించి నియమావళిని అమలు చేయాలని కోరారు.

బోనమందకు చేరిన ఏనుగులు

సోమల, మార్చి 23: సోమల మండలంలోని పేటూరు పంచాయతీ బోనమంద పొలాల్లో ఏనుగులు సంచరించినట్లు ఆ ప్రాంత రైతులు శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి ఆవులపల్లె పంచాయతీలోని పత్రపల్లె, కొత్తూరు మీదుగా రైతుల పొలాల్లో వరి, టమోటా, మామిడి తోటల్లో పంటలను ధ్వంసం చేసి రెడ్డివారిపల్లె మీదుగా బోనమంద వైపు వెళ్లాయి. ఈ మార్గంలోని పొలాల్లో పైపులు, విద్యుత్ మోటర్లను ధ్వంసం చేసినట్లు రైతులు వాపోయారు. సుమారు 16 ఏనుగుల గుంపు సంచరించినట్లు రైతులు తెలిపారు.

టీడీపీ నేత నానీకి తప్పిన ప్రమాదం

చంద్రగిరి, మార్చి 23: చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రయాణిస్తున్న కారును గుంటూరు సమీపంలో వెనుక నుంచి ఓ టిప్పర్ ఢీకొంది. శనివారం విజయవాడలో జరిగే టీడీపీ సమావేశానికి నాని వెళుతుండగా జరిగిన ఈ ప్రమాదంలో కారు పాక్షికంగా దెబ్బతింది.కారులో ఉన్న తమకేం జరగలేదని నానీ తెలిపారు.ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారని తెలిసి టీడీపీ బీసీసెల్ ఉపాధ్యక్షుడు సుబ్బుయాదవ్ ఆధ్వర్యంలో మంగళంలోని సప్తగిరికాలనీ టీడీపీ నాయకులు శివాలయంలో 51 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.రామ్మూర్తి యాదవ్, అల్లాబాషా, హరికృష్ణ, గోపాల్ యాదవ్, చెరుకూరి కిషోర్, నందిమంగళం గోపి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



ఈ చారెడు నీళ్లయినా మిగలతాయో లేదో | అడుగంటిన మడుగులో బాతులు

ఏమి ఎండలు సామీ!

ఎంత గజరాజైనా... | నీటిమడుగులో ఒళ్లు తడుపుకుంటున్న ఏనుగులు



కొమ్మలు ఎండి బోడువై నీడ కరువై...

నడిఎండ వేళ జింకల అవస్థలు

వేసవి వేడిసెగల తాపంతో తిరుపతి జూపార్క్ లోని జంతుజాలం హడలిపోతోంది. అడవిలో అయితే నీడనూ, నీటి జాడలనూ వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. జూలో వీటి సంరక్షణకు సిబ్బంది శ్రమిస్తున్నారు.జూపార్కులో సింహాలు 14, తెల్లపులులు 10, బెంగాల్ టైగర్స్ 6, చిరుతలు 5, జాగ్వర్స్ 2, ఏనుగులు 5 ఉన్నాయి. నిరంతరం నీటితో వాటి ఆవాసాలను తడుపుతున్నారు.పులులు, చిరుతలు, జాగ్వర్లుండే ఎన్‌క్లోజర్ల మీద పచ్చ తివాచీలు కప్పి వేడిని తగ్గిస్తున్నారు. పులులున్న నైట్ హౌస్ లోపల వట్టివేర్ల చాపలు వేలాడదీసి, కూలర్లను ఏర్పాటు చేశారు. పక్షుల ఎన్‌క్లోజర్ల మీద నీటిని పిచికారీ చేస్తున్నారు. వీటి చుట్టూ పచ్చతెరలు కట్టి తడుపుతున్నారు. ఇక జింకలు, నీటి ఏనుగు, తాబేళ్లు, బాతులు, కొంగలు, అడవి పందులు, అడవి దున్నలు, హైనాలు, రేసుకుక్కలుండే తావుల్లో నీటి గుంతలు ఏర్పాటు చేశారు. కళ్యాణిడ్యాం నీటితో పాటూ 10బోర్లు నిరంతరం నీటిని అందిస్తున్నాయి. మొత్తానికి వనాలకు దూరమైన ఈ జీవుల ప్రాణాలను కాపాడడానికి వేసవిలో జూపార్క్ సిబ్బంది ఒక యుద్ధమే చేస్తారు.

- మంగళం

చెరువులో పడి భవన నిర్మాణ కార్మికుడు మృతి

మదనపల్లె అర్బన్, మార్చి23: పొంతలచెరువులో పడి భవన నిర్మాణ కార్మికుడు కోటకొండ కొండయ్య (35) మృతి చెందిన సంఘట న మదనపల్లె మండలం, రామాచార్లపల్లె పంచాయతీ, అం బేడ్కర్‌కాలనీలో శనివారం చోటు చేసుకుంది. మదనపల్లె రూర ల్ సీఐ శేఖర్ తెలిపిన వివరాల మేరకు అంబేడ్కర్ కాలనీకి చెందిన కోటకొండ కొండయ్య భవన కార్మికుడుగా కమ్మెపని చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బం దుల కారణంగా గత ఐదు రోజుల క్రితం ఇంటి నుంచి మళ్లీ వస్తానని చెప్పి కనపడకుండా పోయాడని, కుటుంబసభ్యులు తమ బంధువుల ఇళ్లలో వెతికినట్లు చెబుతున్నారు. తీరా శనివా రం కొండయ్య పొంతల చెరువులో శవమై కనింపించడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు, కుటంబసభ్యులకు సమా చారం అందించారు. వెంటనే మదనపల్లె రూరల్ సీఐ తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదే హాన్ని వెలికి తీసి పంచనామా అనంతరం స్థానిక జిల్లా ప్రభు త్వఆస్పత్రి మార్చురికి తరలించి కేసు నమోదు చేసి నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య అమ రావతి, ఇద్దరు పిల్లలున్నారు.

సింగంవారిపల్లె ఆలయంలో చోరీ

రామసముద్రం, మార్చి 23: రామసముద్రం మండలం మాలే నత్తం పంచాయతీ సింగంవారిపల్లెలోని వెంకటేశ్వరస్వామి ఆల యంలో చోరీ జరిగినట్లు శనివారం గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులు ఆలయంలోకి ప్రవేశించి స్వామి వారి విగ్రహానికి ఉన్న 75గ్రాముల బంగారు నగలు, సుమారు 1కేజీ వెండి గిన్నెలు, ఆలయంలోని బీరువాలో ఉన్న స్వామివారి పట్టువస్త్రాలు, హుండీ పగలగొట్టి అందులోని నగదు అపహరిం చుకుపోయారు. ఆలయ ప్రాంగణంలో మద్యం ఖాళీ బాటిళ్లు ఉండడంతో దుండగులు ఇక్కడే మద్యం తాగి అనంతరం చోరీ చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వాల్మీకిపురం, మార్చి 23: మండలంలోని చింతపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8 నుంచి సాయం త్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పుల నిమిత్తం ఉండే విద్యుత్ అంతరా యానికి సహకరించాలని వినియోగదారులను ఏఈ కోరారు.

అడ్డూ అదుపులేకుండా మట్టి తవ్వకాలు

● సార్వత్రిక ఎన్నికల విధుల్లో అధికారులు ● అడ్డూ అదుపులేకుండా యథేచ్ఛగా గుట్టలు, చెరువులను చెరపడుతున్న అక్రమార్కులు





యల్లంపల్లె మార్గంలో గుట్ట చదును చేస్తున్న దృశ్యం, నాయనివారిపల్లె చెరువులో మట్టి తీసేయడంతో ఏర్పడిన గోతులు, పొలాల్లో తోలిన మట్టి

పీలేరు, మార్చి 23: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు బిజీగా ఉండగా ఇదే అదునుగా మట్టి అక్రమార్కులు యథేచ్ఛగా గుట్టలు, చెరువులను తొలిచేస్తూ చెలరేగిపోతున్నారు. మట్టి తవ్వకాల గురించి తెలిసినా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. పీలేరు మండలం ముడుపులవేముల పం చాయతీ యల్లంపల్లెకు వెళ్లే మార్గంలోని ఓ గుట్టను కొంత మంది ప్రైవే టు వ్యక్తులు గత నాలుగు రోజులుగా చదును చేస్తున్నారని స్థానికులు తెలిపారు. గుట్ట నుంచి తీసిన మట్టితో తమ సొంత భూమిని చదును చేసుకుంటున్నారని, భవిష్యత్తులో ప్లాట్లు వేసుకుని విక్రయించుకునేందు కు ఆ భూమిని సిద్ధం చేస్తున్నారని వారు తెలిపారు. గుట్ట చదును చేస్తున్న ప్రాంతం పీలేరు-రాయచోటి రహదారిపై వెళ్లే వారందరికీ కని పిస్తున్నా ఎందుకనో రెవెన్యూ అధికారుల కంట పడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా దొడ్డిపల్లె పంచాయతీ శివరామపురం సమీపంలోని కొటాల గ్రామానికి సమీపంలో నాయనివారిపల్లె చెరువు లో నుంచి గత 20 రోజులుగా రెండు హిటాచీలు, నాలుగు టిప్పర్లతో వందలాది లోడ్ల మట్టిని తవ్వేసినా పట్టించుకోలేదని పలువురు ఆరో పిస్తున్నారు. చివరకు చెరువులో మట్టి పూర్తిగా అయిపోయి బండ తగలడంతో అక్రమార్కులే వదిలేసి వెళ్లిపోయారని, ఆ మట్టితో పీలే రు-సదుం మార్గంలో అధికార పార్టీ నేతకు చెందిన భూమిని చదును చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. శివరామ పురంలోని గ్రామ సచివాలయానికి ప్రతిరోజూ అటుగా వెళ్లే అధికారుల కు టిప్పర్లు ఎదురొచ్చినా వారు చూసీచూడనట్లు వ్యవహరించారనే ఆరో పణలు గుప్పుమంటున్నాయి.

వీఆర్వోలు ఏమన్నారంటే..: ఈ విషయమై ముడుపులవేముల పం చాయతీ వీఆర్వో శాంతకుమార్ రెడ్డిని వివరణ కోరగా యల్లంపల్లె వద్ద గుట్ట చదును చేస్తున్న విషయం తనకు తెలియదని, వెంటనే పరిశీ లిస్తామన్నారు. నాయనివారిపల్లె చెరువు గురించి దొడ్డిపల్లె వీఆర్వో సురేశ్ రెడ్డిని వివరణ కోరగా చెరువులో నుంచి మట్టి తరలిస్తున్న వారి ని రెండు రోజుల క్రితం మందలించామని, వారు అప్పటి నుంచి మట్టి తరలింపు పనులు ఆపివేశారని తెలిపారు.

నేడు వాల్మీకుల శంఖారావ సభ

మదనపల్లె అర్బన్, మార్చి 23: మదనపల్లెలో ఆదివారం వాల్మీకుల శంఖారావ సభ నిర్వహిస్తున్నట్లు సంఘం ఏజేసీ అధ్యక్షుడు పొదల నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలంటూ శంఖారావం సభ ఏర్పాటు చేశామని, గ్రామాల నుంచి ప్రతి ఒక్క వాల్మీకి కులస్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జోరుగా సార్వత్రిక ఎన్నికల సన్నాహాలు

పీలేరు, మార్చి 23: సార్వత్రిక ఎన్నికల సన్నాహాలు పీలేరులో జోరుగా సాగుతున్నాయి. పట్టణంలో శనివారం రెవెన్యూ అధికారుల ఆధ్వ ర్యంలో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈఆర్‌వో రమ ఆధ్వర్యంలో అధికారులు అవగాహన ర్యాలీలో పాల్గొని 'ఓటు మన హక్కు-ఓటు వేయడం మన బాధ్యత' అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశారు. మరోపక్క స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలందరికీ మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్(ఎంసీసీ) అమలు తీరుతెన్నులపై పీలేరు తహసీల్దారు మహబూబ్ బాషా అవగాహన కల్పించారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతమైన తలపుల పంచా యతీలో పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి, ఎస్‌ఐ నరసిం హుడు నేతృ త్వంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి.

ఎన్నికల కోడ్ పై ప్రత్యేక నిఘా

పెద్దమండ్యం, మార్చి 23: ఎన్నికల కోడ్‌పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఎంపీడీవో వెంకటరమణయ్య వెల్లడించారు. శనివారం మండలంలో అధికారులు పర్యటించి కోడ్ అంశాలను ప్రజలకు వివరించారు. రాజకీయ నాయకుల బోర్డులు, కోడ్ ఉల్లంఘన అంశాలను మరోసారి పరిశీలించారు. అలాగే తాగునీటి సమస్య ఉన్న గుర్తించి ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ మధుసూధనాచారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. .

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

మదనపల్లె టౌన్, మార్చి 23: స్వాతంత్ర్యపోరాట యోధుడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం స్థానిక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు ఉత్తన్న ఆధ్వర్యంలో, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవ్, వినయ్ పాల్గొన్నారు. మదనపల్లె జడ్పీహైస్కూల్లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

వాల్మీకిపురంలో: స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ వర్ధంతిని శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏపీ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుచరణ్, పాఠశాల ప్రిన్సిపాల్ నవమల్లిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ములకలచెరువులో: స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సలీంబాషా, వేణుగోపాల్‌రెడ్డి, సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి అంజనప్ప, పట్టణ కార్యదర్శి ఆనంద్, కాలేషా, టీకేఎంయూ మండల కార్యవర్గ సభ్యుడు నిజాముద్దీన్, బాస్ నాయకుడు రమణ పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

నిమ్మనపల్లి, మార్చి 23: నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించి 700వందల లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసి 10లీటర్ల సారాతో పాటు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని బాలేవాండ్లపల్లి అటవీ ప్రాంతంలో నాటుసారా కాస్తున్నట్లు సమాచారం రావడంలో ఎస్‌ఎస్‌బీ టీమ్, పోలీసులు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులలో 10లీటర్ల నాటుసారాతో పాటు అదే గ్రామానికి చెందిన బాలే సురేంద్రను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

రామసముద్రం, మార్చి 23: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్యశాఖాధికారి లీలావతి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లీలావతి మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలన కు వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలన్నారు. డాక్టర్ ప్రత్యూష, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, ఎంఎల్‌ఎచ్‌పీలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే పౌష్టికాహారం

పెద్దతిప్పసముద్రం మార్చి 23 : గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాలతోనే పౌష్టికాహారం లభిస్తుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగవేణి తెలిపారు. బి.కొత్తకోట ప్రాజెక్టు పరిధిలోని పీటీఎం మండలం బూర్లపల్లె సెక్టార్ ఉప్ప రోళ్లపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో స్త్రీ, శిశుసంక్షేమ అభివృద్ధికి సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు స్థానికంగా దొరికే పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం కలిగిన పప్పు దినుసులను తీసుకోవాల న్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాల్గొన్నారు.

సూర్య, చంద్రప్రభ వాహనాలపై నృసింహుడు



సూర్యప్రభ వాహనంపై స్వామివారు

గుర్రంకొండ, మార్చి 23: మండలంలోని తరిగొండలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారు సూర్య, చంద్ర, అశ్వ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి సూర్యప్రభ వాహనంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంలో, తదుపరి అశ్వ వాహనంపై పురవీధులలో భక్తులను కటాక్షించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు అధికంగా వచ్చారు. కార్యక్రమంలో ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయాధికారి కృష్ణమూర్తి, అర్చకులు గోపాల్‌భట్టర్, కృష్ణరాజ్, కృష్ణప్రసాద్, అనిల్, గోకు ల్, వెంకీ, వరద, నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమద్ వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు



రామసముద్రం, మార్చి 23: రామసముద్రం మండలం చెంబకూరు సమీపంలో ఉన్న గట్టు వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు శనివారం హనుమద్ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేకాలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈనెల 26న స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

మాస్‌కాపీయింగ్‌కు సహకరించలేదని దాడి




విద్యార్థిపై దాడి చేస్తున్న ఆకతాయిలు

గుర్రంకొండ, మార్చి 23: పదో తరగతి పరీక్షలో పక్కనున్న విద్యార్థి ప్రశ్నలకు జవాబులను చూపించలేదని పరీక్ష ముగిసిన తరువాత ఆ విద్యార్థిపై మరో విద్యార్థి నడిరోడ్డుపై కొందరు యువకులతో కలిసి దాడి చేశాడు. గుర్రంకొం డ జడ్పీ తెలుగు హైస్కూల్‌లో టెన్త్ పరీక్ష కేంద్రంలో హైస్కూల్ విద్యార్థులు, ఎల్లుట్ల, చెర్లోపల్లె, ఉర్దూ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు 260 మంది పరీక్షలు రాస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఫిజికల్ సైన్స్ పరీక్ష జరిగింది. అయి తే పరీక్ష కేంద్రంలోని ఓ రూమ్‌లోని విద్యార్థి తనకు జవాబు పత్రం చూపించలేదని పరీక్ష ముగియగానే బయటకు వచ్చి తన బంధువులకు తెలుపడంతో వారందరూ కలిసి విద్యార్థిని అడ్డుకుని జవాబులను ఎందుకు చూపించలేదని చుట్టుముట్టి చితకబాదారు. ఇది గమనించిన స్థానికులు అక్కడికి చేరుకుని మందలించడంతో వెళ్లిపోయారు. అంతటితో ఆగని ఆకతాయిలు బస్టాండులో మరోసారి విద్యార్థిపై దాడి చేశారు. పరీక్ష కేంద్రం బయట, బస్టాండులో విద్యార్థిని చితకబాదిన సంఘటనను చూసి తల్లిదండ్రులు, విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. విద్యార్థిపై దాడి చేసిన వీడియో సామాజిక మాధ్యమా ల్లో చక్కర్లు కొట్టడం.. ఇంత జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

పెద్దమండ్యం, మార్చి 23: జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు డీఈవో శివప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమండ్యం, కలిచెర్లలో జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను డీఈవో శివప్రకాష్‌రెడ్డి, డీవైఈవో శ్రీరామ్‌పురోషోత్తంలు తనిఖీ చేశారు. ఈ కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో నిఘా పెట్టారు. ఈ రెండు కేంద్రాలలో 429 మంది విద్యార్థులు సైన్స్ పరీక్ష రాయగా 11 మంది గైర్హాజర్ అయినట్లు డిపార్టుమెంట్ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్‌ఐ చెన్నకేశవ బందోబస్తు నిర్వహించారు.

జూలై నెలాఖరుకు మెడికల్ కాలేజీ ప్రారంభిస్తాం



మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో వసతులు పరిశీలిస్తున్న డీఎంఈ రఘునందన్

మదనపల్లె టౌన్, మార్చి 23: ఈ ఏడాది జూలై నెలాఖరుకు మదనపల్లె ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నామని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) రఘునందన్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో నిర్మించిన తాత్కాలిక గదులు, అందుబాటులో ఉన్న పరికరాలు, వైద్యపరీక్షల యంత్రాలు, ఏడు ఓపీల ఏర్పాటును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం మెడికల్ కళాశాలలో 150 మంది విద్యార్థులకు అవసరమైన హాస్టల్, తరగతి గదులు, ల్యాబ్‌ల నిర్మాణం దాదాపు 75 శాతం పూర్తయిందని నెల రోజుల్లో మిగిలిన పనులు పూర్తి చేసి జూలై నెలాఖరుకు తమకు అప్పగించాలని ఏపీ ఎంఎస్‌ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. దీంతో పాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అధికారులు తనిఖీకి వచ్చే నాటికి ప్రభుత్వాస్పత్రిలో 420 పడకలను సిద్ధం చేస్తున్నామన్నారు. వైద్యపరీక్షలు, పరికరాలను విడతల వారీగా తెప్పిస్తామన్నారు. అనాటమి, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీకి సంబంధించి మూడు డిపార్టుమెంట్లు రెడీ చేస్తున్నామన్నారు. మెడికల్ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను జూలై ఆఖరులోగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నెల రోజుల్లో మెడికల్ కాలేజి ఫిజిబులిటీ వస్తుందని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో రమణమ్మ, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, ఎంఎస్ పద్మాంజలిదేవి, శివరామకృష్ణ, బాబు, ఏపీఎంఎస్ఐడీసీ డీఈ కరీముల్లా పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు నిలయంగా వైసీపీ ప్రభుత్వ పాలన

● టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్ ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్

మదనపల్లె టౌన్, మార్చి 23: వైసీపీ పాలనలో రాష్ట్రం గంజాయి, కొకైన్ డ్రగ్స్‌కు నిలయంగా మారిపోయిందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేశ్ ధ్వజమెత్తారు. శనివారం స్థానిక నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం కష్టపడితే, జగన్ పాలనలో డ్రగ్సాంధ్రప్రదేశ్‌గా మార్చారని ఆరోపించారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా అది ఆంధ్రప్రదేశ్ నుంచే తరలించినట్లు అధికారుల దర్యాప్తులో తేలుతోందన్నారు. తాజాగా విశాఖపట్నం పోర్టులో సీబీఐ పట్టుబడిన డ్రై ఈస్ట్‌లో 25వేల టన్నుల బ్యాగుల్లో కొకైన్ దొరకడం సంచలనంగా మారిందన్నారు. ఈ తనిఖీలను కూడా వైసీపీ నాయకులు బయటకు రానీయకుండా అడ్డుకున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటి అక్రమాల నుంచి రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడును మళ్లీ సీఎం చేయాల్సి అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నవీన్‌చౌదరి, అన్వర్‌బాషా, వి.రెడ్డెప్ప, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వర్క్‌షాపులో తంబళ్లపల్లె నేతలు

● హాజరైన టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి



వర్క్‌షాపులో పాల్గొన్న తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మార్చి 23: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అధ్యక్షతన విజయవాడలో శనివారం జరిగిన వర్క్‌షాపునకు తంబళ్లపల్లె నేతలు పాల్గొన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి హాజరయ్యారు. అలాగే తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి పొలిటికల్ మేనేజింగ్ కోఆర్డినేటర్ మంత్రి గిరిధర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ కో ఆర్డినేటర్ హరీష్, అసెంబ్లీ మీడియా కో ఆర్డినేటర్ భాస్కర్, సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ అశోక్‌లు కూడా పాల్గొన్నారు. వర్క్‌షాపులో టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్‌తో మాట్లాడారు.

పేదలకు అండగా నిలిచే పార్టీ టీడీపీనే..



చెరువుకిందపల్లిలో మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి సతీమణి కల్పన

పెద్దమండ్యం, మార్చి 23: పేద ప్రజలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పన పేర్కొన్నారు. శనివారం పెద్దమండ్యం మండలంలోని పెద్దమండ్యం, చెరువుకిందపల్లి, కురిమిరెడ్డిగారిపల్లి, కేతిరెడ్డిగారిపల్లి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో టీడీపీ ఎన్నికల 6 హామీలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. తంబళ్లపల్లిలో టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డిని గెలిపించడంతోపాటు చంద్రబాబును సీఎం చేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, హసీంసాబ్, గంగాధర, మహేశ్వర, పవన్‌కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్, రవి టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు

తంబళ్లపల్లె, మార్చి 23: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలోని చిన్ననాగన్నగారిపల్లె, కంచేనుపల్లె, బోడికిందపల్లె, బాలిరెడ్డిగారిపల్లె, దళితవాడ, దయ్యాలవారిపల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. తంబళ్లపల్లె అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందాలంటే టీడీపీ,జనసేన, బీజేపి కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు సిద్ధమ్మ, మదన్‌మోహన్‌రెడ్డి, సోముశేఖర్, వెంకటరెడ్డి, తరుగుశివారెడ్డి, మదన, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బీఎంఆర్‌రెడ్డప్ప, వెంకటసుబ్బారెడ్డి, చిన్నప్పల్ల, చిన్నరెడ్డి, జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మైనారిటీలకు సంక్షేమం



ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్‌ను కలిసిన పఠాన్‌ఖాదర్‌ఖాన్

మదనపల్లె టౌన్, మార్చి 23: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తేనే ముస్లీం మైనారిటీలకు రక్షణతో పాటు సంక్షేమం, అభివృద్ధి పథకాలు సాధ్యమని పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర కార్యదర్శి పఠాన్ ఖాదర్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ముస్లీంలకు అందించే సంక్షేమ పథకాలపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్‌ను దృష్టికి తీసుకెళ్లామన్నారు. చంద్రబాబు పాలనలో ముస్లీం మైనారిటీల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలతో పాటు మరిన్ని పథకాలను మేనిఫెస్టోలో ప్రకటించేలా చూడాలని టీడీ జనార్ధన్‌ను కోరామన్నారు.

కర్ణాటక సరిహద్దులో తనిఖీలు ముమ్మరం చేయండి

మదనపల్లె టౌన్, మార్చి 23: మదనపల్లె నియోజకవర్గం పక్కనే ఉన్న కర్ణాటక సరిహద్దులో 24 గంటలు అధికారులు అప్రమత్తంగా వుంటూ ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేయాలని ఆర్డీవో హరిప్రసాద్ ఆదేశించారు. శనివారం చీకిలబైలు చెక్‌పోస్టు వద్ద ఆర్డీవో చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బందికి పలు సూచనలిచ్చారు. కర్ణాటక నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. వాహనాలను తనిఖీ చేసేటప్పుడు తప్పని సరిగా వీడియోగ్రాఫ్ తీయాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి నగదు, బహుమతులు, ఎన్నికల సామగ్రి తీసుకొస్తుంటే సీజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, వీవీటీ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌కు లోబడి జాతరను జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి

కురబలకోట, మార్చి 23: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ముదివేడు జాతరను ఎన్నికల నియమావళికి లోబడి జరుపుకోవాలని ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని ముదివేడులో ఈ నెల 30న ముదివేడు జాతరను నిర్వహించనున్న సందర్భంగా జాతర నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ రాత్రి జరిగే జాతరకు చాందినిబండ్లను ఊరేగించే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టిడంతో పాటుగా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే జాతరలో రికార్డింగ్ డ్యాన్సులు పూర్తిగా నిషేధమన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

మదనపల్లె అర్బన్, మార్చి 23: మహిళపై అదృశ్యం కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ శేఖర్ తెలిపారు. సీఐ వివరాల మేరకు మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ వైఎస్సార్‌కాలనీకి చెందిన జగదీష్ భార్య ప్రీతి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కనపడడంలేదని ఆమె భ ర్త ఫిర్యాదు చేశారన్నారు. ఆమేరకు శనివారం మిస్సింగ్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శేఖర్ చెప్పారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మదనపల్లె అర్బన్, మార్చి 23: ఆత్మహత్యకు పాల్పడిన హరీష్ (23)అనే యువకుడు తిరుపతి సిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ సీఐ శేఖర్ తెలిపారు. మదనపల్లె మండలం, తట్టివారిపల్లెకు చెందిన మధు కుమారుడు హరీష్‌ను ఇంట్లో మందలించడంతో ఆరు రోజుల క్రింత ఎలుకల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి సిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు సీఐ చెప్పారు.